

# 2-1 వాయుమ్






ASMAD GURUBHYO NAMAHA

SRIMATHE RAMANUJAYA NAMAHA










2-1 VAAYUM

PADMAJA AMMA
GARIKI
DASOHAM



# 2 వ పత్తు - 1. వాయుమ్

అవ:— ఈ తిరువాయ్మొழిలో మణియై వానవర్ కణ్ణనై అనెడి పాశురములలో మానసికముగా ననుభవించిన సర్వేశ్వరునియొక్క పరత్వసౌలభ్య సౌన్దర్యాదులను ప్రత్యక్షముగా ననుభవింప నిశ్చయించి, వానిని లభింపక, భగవద్విశ్లేషముచే, విరహావస్థనొందిన యొక పిరాట్టి యవస్థ నీ నమ్మాళ్వార్లు బొంది, తమ కంటికగుపడిన వస్తువులను జూచి, వాని నన్నిటినిగూడ తనవలెనే భగవద్విశ్లేషముచే బాధపడునట్లు తలచి, మీరుగూడ మావలెనే బాధపడుచున్నారేయని యావస్తువుల గూర్చి చెప్పుచున్నారు.

*1. వాయుమ్ తిరై ఉకళుమ్ । కానల్ మడనారాయ్ ।
సమీపించి అలలు పొర్లు సముద్రతీరపు బింకపుసారసపక్షి
ఆయుమ్ అమరులకుమ్ । తుఞ్జిలుమ్ నీతుఞ్జాయాల్ ।
నీ తల్లియు నిత్యసూరులును నిద్రించినను నీవు నిద్రింపవు

నోయుమ్ పయలై మైయుమ్ । మీదూర ఎమ్మేపోల్ ।
మనోవ్యాధియు పాలిపోవుటయు ఎక్కువైన మావలెనే
నీయుమ్ తిరుమాలాల్ । నెఞ్జమ్ కోట్పట్టాయే ॥
నీవును శ్రియఃపతిచే మనసు కోల్పోతివా?

2. కోళ్ పట్ట శిన్దైయైయాయ్ । కూర్వాయ అన్రిలే ।
కోల్పోయిన మనసుకలదానవై క్రూరముగళబ్దించు పెన్నదపక్షీ
శేట్పట్ట యామఙ్గళ్ । శేరాదు ఉరఙ్గుదియాల్ ।
పొడవగు యామములు చేరక దుఃఖించుచున్న
ఆళ్ పట్ట ఎమ్మేపోల్ । నీయుమ్ అరవణైయాన్ ।
దాస్యమందు మావలెనే నీవును శేషశాయి
తాళ్ పట్ట తణ్ తుళాయ్ । త్తామమ్ కాముత్తాయే ॥
పాదసంబంధపు చల్లని తులసి మాలను ఆశపడితివా?

3. కాముత్త కైయఱవోడు । ఎల్లే ఇరాప్పకల్ ।
ఆశపడిన వస్తువులభించమి ఆశ్చర్యము రాత్రింబగళ్ళు
నీముత్త కణ్ తుయిలాయ్ । నెఞ్జు ఉరుకి ఏఙ్గుదియాల్ ।
నీవంతయు నిద్రింపవు మనసు కరిగి దుఃఖింతువు
తీ ముత్త త్తెన్నిలఙ్గై । ఊట్టినాన్ తాళ్ నయన్ద ।
అగ్నికి మొత్తము దక్షిణలంకను ఆహూతిచేసినవాని పాదముల నాశపడిన
యామ్ ఉత్తదు ఉత్తాయో । వాళి కనై కడలే ॥
మేము పొందినది పొందితివా సుఖించుము శబ్దించు సముద్రమా

4. కడలుమ్ మలైయుమ్ । విశుమ్బుమ్ తుళాయ్ ఎమ్మోబ్బెల్ ।
సంద్రము కొండలను ఆకసమును వెదకు మావలె
శుడర్ కొళ్ ఇరాప్పకల్ । తుఞ్జాయాల్ తణ్ వాడాయ్ ।
చంద్రసూర్యులుగల రాత్రింబగళ్ళు నిద్రింపకుంటివి చల్లని గాలీ!
అడల్ కొళ్ పడైయాళి । అమ్మానై క్కాణ్బాన్ నీ ।
బలముగల ఆయుధచక్రముగల స్వామిని సేవింప నీవు
ఉడలమ్ నోయ్ ఉత్తాయో । ఊళితోఱూళియే ॥
శరీరమున వ్యాధిని పొందితివా? కల్పకల్పములను

5. ఊళితోఊళి । ఉలకుక్కు నీర్ కొణ్డు ।
ప్రతికల్పమునను లోకమునకై నీటిగాని
తోళియరుమ్ యాముమ్పోల్ । నీరాయ్ నెకిళ్ కిన్ఱ ।
సఖులును మేమువలె నీరై కరుగుచున్న
వాళియ వానమే । నీయుమ్ మదుసూదన్ ।
సుఖించుము మేఘమా! నీవును మధుసూదనుని
పాళిమైయిల్ పట్టు అవన్ కణ్ । పాశత్తాల్ నైవాయే ॥
వీర్యమునకోడి వానియందు ఆశచే దుఃఖించితివా?

6. నైవాయ ఎమ్మేపోల్ । నాణ్మతియే నీయిన్నాళ్ ।
నొచ్చియున్న మావలెనే బాలచంద్రుడా నీవీనాడు
మై వాన్ ఇరుళ్ అకత్తాయ్ । మాళాన్దు తేమ్బుదియాల్ ।
నల్లనిమిస్సున చీకటిని పోగొట్టవైతివి కాంతిలేక క్షీణించుచుంటివి
ఐవాయ్ అరవణై మేల్ । ఆళి ప్పెరుమానార్ ।
ఐనోళ్ళ శేషునిపై చక్రపు గొప్పవానియొక్క
మెయ్ వాశకమ్ కేట్టు । ఉన్ మెయ్ నీర్మై తోత్తాయే ॥
నిజమగు మాటను విని నీ శరీరపు సౌందర్యము పోగొట్టితివా?

7. తోత్తోమ్ మడనెఞ్జమ్ । ఎమ్బెరుమాన్ నారణర్కు । ఎమ్
పోగొట్టితిమి విధేయమనసును మాస్వామియగు నారాయణునికి మా
ఆత్తామై శొల్లి । అళువోమై నీ నడువే ।
విరహమును చెప్పి దుఃఖించుమమ్ము నీవు మధ్యజేరి
వేత్తోర్వకైయిల్ ।కొడితాయెనైయూళి। మాత్తాణ్మై నిత్తియో।వాళి కనైయిరుళే॥
శత్రువులకంటె క్రూరురాలవై ఎల్లప్పుడును హింసింప నిల్చితివా సుఖించుముఘనమగు చీకటీ

8. ఇరుళిన్ తిణి వణ్ణమ్ । మా నీర్ క్కళియే పోయ్ ।
చీకటి ఒత్తగు వర్ణపు గొప్ప నీటి ఉప్పుకాలువా? మిక్కిలి
మరుళుత్తు ఇరాప్పకల్ । తుఞ్జిలుమ్ నీ తుఞ్జాయాల్ ।
అజ్ఞానముతో రాత్రింబగళ్ళు చనిపోయినను నీవు నిద్రింపకుంటివి
ఉరుళుమ్ శకడమ్ ఉతైత్త । పెరుమానార్ ।
దొర్లు శకటమును తన్నిన స్వామియొక్క

అరుళిన్ పెరునశైయాల్ । అழ்ందు నొన్దాయే ॥
దయయందలి గొప్పయాశచే మగ్నమై బాధపడుచుంటివా.

9. నొన్దు ఆరా క్కాతల్ నోయ్ । మెల్ ఆవి ఉళ్ ఉలర్త్త ।
బాధ తీరని ఆశ వ్యాధి మృదు ప్రాణమును లోన ఎండింప
నన్దావిళక్కమే । నీయుం అళియత్తాయ్ ।
ఎడతెగని దీపమా! నీవును దయచూపవు
శెమ్ తామరై త్తడమ్ కణ్ । శెమ్ కని వాయ్ ఎమ్బెరుమాన్ ।
ఎఱ్ఱని తామరల విశాల కనులు ఎఱ్ఱని పండువంటి అధరపు నాస్వామి
అమ్ తామమ్ తణ్ తుழாయ్ । ఆశయాల్ వేవాయే ॥
అందమగు మాలయొక్క చల్లని తులశి ఆశచే మండుచుంటివా?

*10. వేవారా వేట్కై నోయ్ । మెల్లావి ఉళ్ ఉలర్త్త ।
మండిఆరని ఆశ వ్యాధి మృదుప్రాణము లోన నెండింప
ఓవాతు ఇరాప్పకల్ । ఉన్పాలే వీழ்త్తొழிన్దాయ్ ।
విడుపులేక రాత్రింబగళ్ళు నీయందు సక్తముగజేసితివి
మావాయ్ పిళన్దు । మరుతు ఇడై పోయ్ మణ్ అళన్ద ।
కేశి నోటిని చీల్చి మద్దుల మధ్యన పోయి భూమిని కొల్చిన
మూవా ముదల్వా । ఇని ఎమ్మై శోరేలే ॥
యౌవనుడా కారణుడా ఇక మమ్మ వీడకుము.

*11. శోరాత ఎప్పొరుట్కుమ్ । ఆతియామ్ శోతిక్కే ।
లోటులేక అన్నివస్తువులకును కారణుడైన పరంజ్యోతికై
ఆరాత కాతల్ । కురుకూర్ చ్చడకోపన్ ।
తృప్తితీరని ఆశగల కురుకాపురి శఠకోపులు
ఓరాయిరమ్ శొన్న । అవత్తుళ్ ఇవైపత్తుమ్ ।
ఒకవేయి చెప్పిన వానిలో ఈపదియు
శోరార్ విడార్కణ్డీర్ । వైకున్దమ్ తిణ్ణనవే ॥
తలచువారు విడువరుసుమా వైకుంఠము యథార్థముగ

ఆళ్వార్ తిరువడిగళే శరణమ్

* * * * *







# 2-1 VAYUM














SWAMI NAMMALWAR




**THIRUVAIMOZHI 2-1 VAAYUM**

**AVATHARIKA**

వాయుమ్ పదికం అవతారిక:
గత 7 పదికములుగా సర్వేశ్వరుని గుణానుసంధానం చేసి, ప్రత్యక్షంగా అనుభవింపగోరి, లభించకపోవుటచే భగవద్విశ్లేషంలో సక్తమైన ఆళ్వార్లు ఈ పదికంలో నాయికాఅవస్థని పొంది, తన కంటికి కనిపించిన వన్నీ కూడా తనవలె భగవద్విశ్లేష బాధలో ఉన్నట్లు తలచి వాటి గురించి అనుగ్రహిస్తున్నారు శ్రీమత్ శఠకోపమునులు.



NAAIKA AVASTHA









Zee News
Lord Ram and Lakshman's
Visit



**PADMAJA AMMA GARIKI DASOHAM**

**ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR**










# THIRUVAIMOZHI 2-1 VAAYUM

వాయుమ్ పదికంలో
తి.మొ.(2-1-1)
పాశురంలో "తరంగించిన సముద్రతీరమందున్న ఓ సారసపక్షీ! నీ తల్లియూ, నిద్రించని నిత్యసూరులూ కూడా నిద్రపోయినా.. నీవు నిదురించక, పాలిపోయి, నావలెనే పరమాత్మ విరహవేదనను అనుభవిస్తున్నావా?" అనీ...
తి.మొ.(2-1-2) పాశురంలో
"ఓ గోరువంకపక్షీ! రాత్రంతా నిదురించక, క్రూరంగా శబ్దిస్తూ, నీవునూ.. ఆ శేషశాయి దాసులమైన మావలెనే ఆ స్వామి శ్రీచరణములందలి తులసిమాలకై ఆశించి, లభింపక, దుఃఖిస్తున్నావా?" అనీ..



MADANARAAI( KONGA)





KADAL ( SAMUDRAM)

తి.మొ.(2-1-3) పాశురంలో"ఓ సముద్రుడా! నీవు కూడా మా వలెనే ఆ లంకానగరదహనం చేసిన శ్రీరామచంద్రమూర్తి శ్రీపాదములను ఆశించి, లభించక, రేయింబవళ్ళు నిద్రలేకుండా ఘోషిస్తున్నావా?" అని తన చుట్టూ ఉన్న వాటిని చూసి ప్రశ్నిస్తున్నారు శ్రీమత్ శఠకోపమునులు.




GORUVANKA





PASURAM 1,2,3





SESHASAI



TULASAI



ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR



PADMAJA AMMA GARIKI DASOHAM







# THIRUVAIMOZHI 2-1 VAAYUM

## PASURAM 4,5

వాయుమ్ పదికంలో
తి.మొ.(2-1-4) పాశురంలో
"ఓ చల్లగాలీ! ఆ చక్రధారిని సేవించాలని ఆశపడి, లభింపక, నీవునూ, నా వలెనే ఎల్లప్పుడూ నిద్రలేక అన్ని ప్రదేశాలలో ఆ స్వామిని వెతుకుతూ, అంతులేని దుఃఖమైన వ్యాధిని పొందితివా?" అనీ...
తి.మొ.(2-1-5) పాశురంలో
"ఓ మేఘమా! నేను, నా స్నేహితురాళ్ళూ బాధపడుతున్నట్లు, నీవు కూడా ఆ మధుసూదనుని వీర్యగుణమునకు లోబడి, వానియందాశచే లోకములన్నీ నిండేంతగా కరిగి నీరవుతున్నావా?" అని తన చుట్టూ ఉన్న వాటిని చూసి ప్రశ్నిస్తున్నారు శ్రీమత్ శఠకోపమునులు.































PADMAJA AMMA GARIKI DASOHAM



ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR








The Sudarshana Chakra






THIRUVAIMOZHI
2-1 VAAYUM



AANI THIRUMOOLAM SUBHAKANKSHALU

తి.మొ.(2-1-6) పాశురంలో "ఓ బాలచంద్రుడా! నీవు కూడా మావలెనే 'ఏతత్ వ్రతంమమ' అనే స్వామి మాటలు నిజమని నమ్మి నీ సౌందర్యాన్నీ, కాంతినీ పోగొట్టుకుని, ఆకాశపు చీకట్లును తొలగించలేని క్షీణదశను  పొంది ఉన్నావా?" అనీ...

తి.మొ.(2-1-7) పాశురంలో "ఓ చీకటీ! మేము మా మనస్సును ఆ శ్రీమన్నారాయణునికి ధారపోసి, ఒకరి దుఃఖమొకరితో పంచుకుంటుంటే నీవు మధ్యలో వచ్చి ఒకరికొకరు కనపడకుండా చేసి బాధిస్తున్నావు. నీవే సుఖంగా ఉండు" అనీ

తి.మొ.(2-1-8) పాశురంలో "ఓ నల్లని ఉప్పుకాలువా! నీవు శకటాసురభంజన చేసిన కణ్ణపిరాన్ కృపను కోరి, అది లభించక, నిద్ర లేక, మతిపోయినదాని వలె బాధపడుతున్నావా?" అని తన చుట్టూ ఉన్న వాటిని చూసి ప్రశ్నిస్తున్నారు శ్రీమత్ శఠకోపమునులు.



BALACHANDRUDA




CHIKATI MEGHAM



PASURALU 6,7,8

NALLANI UPPU KALUVA




SITA DEVI




ADISHESHA




NARAYANARKU ,
EMBERUMAAN,



VALI N RAVANA VADH



ADIYEN
NAMBURU
SIRISHA
RAMANUJA
DASI
GUNTUR

PADMAJA
AMMA
GARIKI
DASOHAM






Sri:
Srimathe Ramanujaya Nama:

**THIRUVAIMOZHI 2-1 VAAYUM**

**PASURALU 9,10 11**



**VILAKKE(DEEPAM)**

తి.మొ.(2-1-11) పాశురంలో "సకలజగత్కారణుడు, పరంజ్యోతి స్వరూపుడైన పరమాత్మయందు మిక్కలి ప్రేమ, భక్తి కల స్వామి నమ్మాళ్వార్లు అనుగ్రహించిన ఈ పది పాశురములు సేవించిన వారికి పరమపదము తథ్యము" అని ఫలశ్రుతిని కృప చేస్తున్నారు శ్రీమత్ శఠకోపమునులు.

తి.మొ.(2-1-9) పాశురంలో "ఓ దీపమా! తన చూపుతో, చిరునవ్వుతో మనల్ని అనన్యార్హంగా చేసిన ఆ స్వామి అందమైన తులసిమాలను పొందాలని ఆశపడి, ఫలించక, అదే వ్యాధిగా సుకుమారమైన నీ ప్రాణమును బాధిస్తుంటే ఈవిధంగా వేడెక్కి ఉన్నావా?" అనీ...

తి.మొ.(2-1-10) పాశురంలో "జగత్కారణుడవైన ఓ శ్రియఃపతీ! కేశిసంహారం, యమళార్జున భంజనము, సమస్తలోకాలను నీ పాదాలతో కొలవడం ఇత్యాది నీ దివ్యచేష్టితములతో, నీ దివ్యమఙ్గళ తిరుమేనితో రేయింబవళ్ళు ఆశను కల్పించి, లభించక, బాధించావు... ఇకనైనా నన్ను విడువక స్వీకరించు స్వామీ" అని తనకు దర్శనమిచ్చిన పరమాత్మతో అంటూ...



**EMBERUMAAN**





**THUZHAAI ( TULASI)**













**KESI VADH, VAMANA, YAMALARJUNA BANJANA**




**PARAMPADAM**






**PADMAJA AMMA GARIKI DASOHAM**

**ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR**










# ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR

# 2-2 తిణ్ణన్ వీడు





ASMAD GURUBHYO NAMAHA

SRIMATHE RAMANUJAYA NAMAHA










2-2 TINNANVEEDU

PADMAJA AMMA GARIKI DASOHAM



## 2వ పత్తు, 2వ తిరువాయ్‌మొళ్ళి - తిణ్ణన్ వీడు

తిణ్ణన్ వీడు । ముతల్ ముఱ్ఱుతుమాయ్ ।
ఎణ్ణిన్ మీతియన్ । ఎమ్బెరుమాన్ ।
మణ్ణుమ్ విణ్ణుమెల్లామ్ । ఉడనుణ్డ । నమ్ -
కణ్ణన్ కణ్ణల్లతు । ఇల్లైయోర్ కణ్ణే ॥ 1

ఏపావ మ్పరమే । ఏఴులకుమ్ ।
ఈపాపమ్ శెయ్‌తు । అరుళా లళిప్పారార్ ।
మాపావమ్ విడ । అర ఱ్ఱు ప్పిచ్చైపెయ్ ।
కోపాల కోళరి । ఏఱన్నియే ॥ 2

ఏఱనై పూవనై । పూమకళ్ తన్నై ।
వేఱిన్ఱి విణ్తొఴ । త్తన్నుళ్ వైత్తు ।
మేల్ తన్నైమీదిడ । నిమిర్న్దు మణ్ కొణ్డ ।
మాల్‌దనిల్ మిక్కుమ్ । ఓర్‌తేవు ముళతే ॥ 3

తేవుమ్ । ఎప్పొరుళుమ్ ప్పడైక్క ।
పూవిల్ । నాన్ముకనై ప్పడైత్త ।
తేవన్ । ఎమ్బెరు మానుక్కల్లాల్ ।
పూవుమ్ । పూశనైయుమ్ తకుమే ॥ 4

తగుమ్ శీర్ । త్తన్ తనిముతలినుళ్ళే ।
మిగున్దేవుమ్ । ఎప్పొరుళు మ్పడైక్క ।
తగుమ్‌కోల । త్తామరై క్కణ్ణ నెమ్మాన్ ।
మిగుమ్ శోతి । మేలఱివార్ యవరే ॥ 5

యవరుమ్ యావైయుమ్ । ఎల్లాప్పొరుళుమ్ ।
కవర్విన్ఱి । త్తన్నుళ్ళొడుఙ్గ నిన్ఱ ।

పవర్‌కాళ్ జ్ఞాన । వెళ్ళ చ్చుడర్ మూర్తి ।
అవ రెమ్మాళ్లి । అమ్పుళ్ళియారే ॥

పళ్ళి యాలిలై । ఏఞ్రులకుమ్ కొళ్ళుమ్ ।
వళ్ళల్ । వల్ వయిత్తు ప్పెరుమాన్ ।
ఉళ్ళుళార్ అటివార్ । అవన్టన్
కళ్ళమాయ । మనక్కరుత్తే ॥

కరుత్తిల్ దేవుమ్ । ఎల్లా ప్పొరుళుమ్ ।
వరుత్తిత్త । మాయ ప్పిరానై యన్టి । ఆరే -
తిరుత్తి । త్తిణ్ణిలై మూపులకుమ్ । తమ్ము
ళిరుత్తి క్కాక్కుమ్ । ఇయల్వినరే ॥

కాక్కు మియల్వినన్ । కణ్ణ పెరుమాన్ ।
శేర్కై శెయ్‌దు । తన్నున్దియుళ్ళే ।
వాయ్‌త్త తిశైముకన్ । ఇన్దిరన్ వానవర్ ।
ఆక్కినాన్ । దెయ్‌వవులకుకళే ॥

కళ్వా ఎమ్మైయుమ్ । ఏఞ్రులకుమ్ । ని -
న్నుళ్ళే తోత్తియ । ఇఱైవ వెన్టు ।
వెళ్ళేఱన్ నాన్ముకన్ । ఇన్దిరన్ వానవర్ ।
పుళ్ళూర్ది । కఞ్జల్ పణి న్దేత్తువరే ॥

✡ ఏత్తఏఞ్రులకుంకొణ్డ । కోల -
క్కూత్తనై । కురుకూ ర్చుడకోపవన్ శొల్ ।
వాయ్‌త్త ఆయిరత్తుళ్ । ఇవై పత్తుడన్ ।
ఏత్తవల్లవర్‌క్కు । ఇల్లై యొరూనమే ॥

ఆళ్వార్ తిరువడిగళే శరణమ్

Sri:
Srimathe Ramanujaya Nama:

# THIRUVAIMOZHI 2-2 TINNANVEEDU

## AVATHARIKA

తిణ్ణన్ వీడు పదికంలో అవతారిక: ఆళ్వార్లు ఈ తి.మొ.లో అవతారములలో సర్వేశ్వరుని పరత్వగుణాన్ని పరోపదేశంగా ఉపదేశిస్తున్నారు.



SRIMANNAARAYANA



PARAMPADAM









SARVESWARUDU



VATAPATRASAI



DASAVATARALU



PADMAJA AMMA GARIKI DASOHAM

ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR

THIRUVAIMOZHI 2-2
TINNANVEEDU

Sri:
Srimathe Ramanujaya Nama:

PASURAM 1.2

తి.మొ.(2-2-1) పాశురంలో "మోక్షాది సకలఫలప్రదాత, వాఙ్మనసాతీతుడు, సమస్తకళ్యాణగుణాకరుడు, సర్వరక్షకుడు, నా స్వామి అయిన శ్రీకృష్ణుడే సర్వేశ్వరుడు, వేరొకరు కాదు, ఇది సత్యము" అనీ...



తి.మొ.(2-2-2) పాశురంలో "రుద్రుని బ్రహ్మహత్యాపాతకమును పోగొట్టిన, గోపశ్రేష్ఠుడైన శ్రీకృష్ణపరమాత్మయే సమస్తలోకాలను తన కృపతో పాపరహితంగా చేసి రక్షించేవారు అనే యథార్థాన్ని నేను నిరూపించవలసి వచ్చినదే" అని మధనపడుతున్నారు శ్రీమత్ శఠకోపమునులు.










Facebook
Brahma Kapalam – The
Visit






RAKSHAKUDU



Online Darshan
Rama Met Sage Agastya
Visit





GOPALA SIMHA
(KOLAR)



EMBERUMAA




ADIYEN NAMBURU SIRISHA
RAMANUJA DASI GUNTUR

PADMAJA AMMA
GARIKI DASOHAM




THIRUVAIMOZHI 2-2
TINNANVEEDU

తిణ్ణన్ వీడు పదికంలో
తి.మొ.(2-2-3) పాశురంలో
"నిత్యసూరులు తన సౌశీల్యం చూసి స్తుతించే విధంగా పద్మావాసిని(తాయార్లు)తో పాటు బ్రహ్మరుద్రాదులకు కూడా తన తిరుమేనియందు స్థానమిచ్చినవాడు, ముల్లోకాలను తన శ్రీపాదముల క్రింద ఒదుగునట్లు కొలిచిన నా శ్రియఃపతియే సర్వేశ్వరుడు, అన్యులెవరూ కాదు" అనీ...
తి.మొ.(2-2-4) పాశురంలో
"సృష్టికర్తయైన చతుర్ముఖుని కూడా తన తిరునాభికమలమందు సృజించిన దేవాదిదేవుడైన నాస్వామికి తప్ప వేరెవరికీ పుష్పాలు, తిరువారాధన తగవు" అనీ...



VAMANA AVATAR

తి.మొ.(2-2-5) పాశురంలో
"తన స్వరూపానికి తగిన కళ్యాణగుణములు కలవాడు, సంకల్పమాత్రంగా సమస్తలోకాలను సృజించువాడు, పుణ్డరీకాక్షుని కంటే పరదేవత ఉన్నారనేవారు వేదార్థము తెలియనివారే"అనీ..
తి.మొ.(2-2-6) పాశురంలో
"సకల చేతనాచేతనములను, జగత్తును తన దివ్యతిరుమేనియందుంచుకుని ప్రళయకాలంలో మహాసముద్రంలో పవ్వళించిన మా స్వామియే సర్వేశ్వరుడు"అని ఉపదేశిస్తున్నారు శ్రీమత్ శఠకోపమునులు.






SIVA .BRAHMA





POOUM
POOSANAIYUM



THAMARAIKANNAN





SRIYAHPATI






VATAPATRASAI











RamanujaRamprapnna
Visit
Vishnu-Paratvam in Purva bhaag of Vedas –...

PASURAM 3.4.5.6

PADMAJA AMMA
GARIKI DASOHAM



ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR




# THIRUVAIMOZHI 2-2 TINNANVEEDU







## PASURAM 7.8.9.10.11








VATAPATRASAI



KANNAN



PULL OORTHI ( GARUDA VAHANUDU)








PADMAJA AMMA GARIKI DASOHAM

తి.మొ.(2-2-7) పాశురంలో "విశాలమైన తన ఉదరమందు సమస్తలోకాలను ఉంచుకొన్న ఆ వటపత్రశాయి ఆశ్చర్యకరమైన సంకల్పమిట్టిదని ఎవరికీ తెలియదు" అనీ...

తి.మొ.(2-2-8) పాశురంలో "తన సంకల్ప మాత్రముగా సర్వసృష్టి చేయడమే కాక, వాటి రక్షణ కూడా చేసే శ్రీమన్నారాయణుడే జగద్రక్షకుడు, వేరెవరూ కాదు" అనీ...

తి.మొ.(2-2-9) పాశురంలో "జగద్రక్షణార్థమై శ్రీకృష్ణుడై అవతరించిన ఆ స్వామే, ప్రళయకాలమందు సకలజగత్తును సంహరించి, తదుపరి బ్రహ్మరుద్రేంద్రాది దేవతలను, దేవలోకములను కూడా సృష్టించాడు, కనుక ఆయనే పరాత్పరుడు" అనీ...

తి.మొ.(2-2-10) పాశురంలో "ఆ గరుడవాహనారూఢుడైన శ్రియఃపతి శ్రీపాదములను సేవించి, స్తోత్రము చేసే బ్రహ్మరుద్రేంద్రాది దేవతలే స్వామి సర్వేశ్వరత్వానికి ప్రమాణము "అని ఉపదేశిస్తూ..


తి.మొ.(2-2-11) పాశురంలో "సమస్తలోకాలను తన శ్రీపాదముచే కొలచి, ఆక్రమించిన ఆ స్వామి సర్వేశ్వరత్వాన్ని ప్రతిపాదించే ఈ తి.మొ.ని శ్రద్ధతో అనుసంధించువారికి దేవతాన్తరమందు పరత్వబుద్ధి అనే కొరత ఒక్కనాడూ కలుగదు" అంటూ ఫలశృతిని అనుగ్రహిస్తున్నారు శ్రీమత్ శఠకోపమునులు.

ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR




ADIYEN
NAMBURU
SIRISHA
RAMANUJA DASI
GUNTUR

# 2-3 ఊనిల్






ASMAD GURUBHYO NAMAHA

SRIMATHE RAMANUJAYA NAMAHA








2-3 UNIL



PADMAJA AMMA GARIKI DASOHAM



## 2 వ పత్తు - 3. ఊనిల్

అవ:— ఈ తిరువాయ్మొఴిలో "వాయుమ్ తిరైయుకళుమ్" అనెడి తిరువాయ్మొఴిలో తామనుభవించిన విరహబాధ శమనమగునటుల సర్వేశ్వరుడు తమతోవచ్చి సంశ్లేషించిన విధమును సాదించుచున్నారు.

*1. ఊనిల్ వాఴ్ ఉయిరే । నల్లైపో ఉన్నైప్పెత్తు ।
శరీరమున సుఖించు మనసా మంచిదానవు నిన్నుబొంది

వానుళార్ పెరుమాన్ । మతుశూతన్ ఎన్అమ్మాన్ ।
నిత్యసూరి స్వామిని మధుసూదనుని నా స్వామిని
తానుమ్ యానుమ్ ఎల్లామ్ । తన్నుళ్ళే కలన్దొழిన్దోమ్ ।
తానును నేనును అన్నిగ తనలో కలసిపోతిమి
తేనుమ్ పాలుమ్ నెయ్యుమ్ । కన్నలుమ్ అముతుమ్ఒత్తే ॥
తేనెయు పాలును నెయ్యియు బెల్లమును అమృతమునువలె.

2\. ఒత్తార్ మిక్కారై । ఇలైయాయ మామాయా ।
సములు అధికులు లేనట్టి గొప్ప ఆశ్చర్యుడా !
ఒత్తాయ్ । ఎప్పొరుట్కుమ్ ఉయిరాయ్ ఎన్నై పెత్త ।
సజాతీయుడవై అన్ని వస్తువులకును ఆత్మమై నన్ను సృజించిన
అత్తాయాయ్ తన్దైయాయ్ । అఱియాతన అఱివిత్త ।
తల్లియై తండ్రియై తెలియనివి తెల్పిన
అత్తా నీశెయ్తన । అడియేన్ అఱియేనే ॥
స్వామీ నీవు చేసినవి దాసుడను తెలియజాలను.

3\. అఱియా కాలత్తుళ్ళే । అడిమైక్కణ్ అన్బు శెయ్విత్తు ।
తెలియని కాలమున కైంకర్యమున ప్రీతి గల్గించి
అఱియా మా మాయత్తు । అడియేనై వైత్తాయాల్ ।
అజ్ఞానపు గొప్ప సంసారమున దాసుని ఉంచితివికదా
అఱియామై కుఱళాయ్ । నిలమ్ మావలి మూవడియెన్ఱు ।
తెలియరాని వామనుడై నేలను మహాబలీ మూడడుగులని
అఱియామై వఞ్జిత్తాయ్ । ఎనతు ఆవియుళ్ కలన్దే ॥
తెలియనట్లు వంచించితివి నా మనసున కలసియే.

4\. ఎనతు ఆవియుళ్ కలన్ద । పెరు నల్ ఉతవి కైమ్మాఱు ।
నా ఆత్మయందు కలిసిన గొప్ప మంచి ఉపకృతికి ప్రత్యుపకృతిగ
ఎనతుఆవి తన్దొழிన్దేన్ । ఇని మీళ్వతెన్బతు ఉణ్డే ।
నా ఆత్మను సమర్పించితిని ఇక ప్రతికూలించుట కలదా?
ఎనతుఆవి ఆవియుమ్ నీ । పొழிలేழுమ్ ఉణ్డ ఎన్దాయ్ ।
నా ఆత్మకు ఆత్మవు నీవే లోకములేడును మ్రింగిన నా స్వామీ

ఎనతుఆవి యార్ యాన్ఆర్ । తన్ద నీ కొణ్డాక్కినైయే ॥
నా ఆత్మ యెవరిది నేనెవరిని ఇచ్చిన నీవే స్వీకరించితివి.

5\. ఇని యార్ ఞానఙ్గళాల్ । ఎడుక్కలెళ్లాత ఎన్దాయ్ ।
ఇక ఎట్టివారి జ్ఞానములచేతను తెలియరాని నా స్వామీ
కనివార్ వీట్టిన్బమే । ఎన్ కడల్ పడా అముతే ।
భక్తుల మోక్షానందమా! నాకు సంద్రమున పుట్టని అమృతమా
తనియేన్ వాழ் ముతలే । పొழிలేழுమ్ ఏనమొన్టాయ్ ।
ఒంటరినగునా సుఖ కారణుడా ద్వీపములేడిట వరాహమొకటై
నునియార్ కోట్టిల్ వైత్తాయ్ । ఉనపాతమ్ శేర్న్దేనే ॥
పదునగు దంతమున నుంచితివి, నీ పాదము చేరితిని

6\. శేర్న్దార్ తీ వినైకట్కు । అరునఞ్జై తిణ్ మతియై ।
ఆశ్రితుల క్రూర పాపములకు దుర్లభ విషమై దృఢ జ్ఞానమిచ్చి
తీర్న్దార్తమ్ మనత్తు । ప్పిరియాతు అవర్ ఉయిరై ।
నిన్నుపొందినవారి మనస్సు విడువక వారి ఆత్మను
శోర్న్దేపుకల్కొడా శుడరై । అరక్కియై మూక్కు
వాడిపోనీయని ఉజ్వలుడవై రక్కసిని ముక్కు
ఈర్న్దాయై । అడియేన్ అడైన్దేన్ । ముతల్మున్నమే ॥
కోసిననిన్ను దాసుడను ఆశ్రయించితిని మొట్టమొదటనే.

7\. మున్ నల్ యాழ் పయిల్ నూల్ । నరమ్బిన్ ముతిర్ శువైయే ।
అనాది విలక్షణ వీణపై నేర్చు గానశాస్త్రము తంత్రిన పక్వమైన రసమా
పల్ నలార్ పయిలుమ్ । పరనే పవిత్తిరనే ।
పలు నిత్యులు అనుభవించు పరుడా పవిత్రుడా
కన్నలేఅముతే।కార్ముకిలేఎన్కణ్ణా।నిన్నలాలిలేన్గాణ్।ఎన్నై నీకుఱిక్కొళ్ళే॥
బెల్లమాఅమృతమా కారుమేఘమా నాకృష్ణా నిన్నువీడి ఉండలేనుసుమా నన్ను నీవు స్వీకరింపుము.

8\. కుఱి క్కొళ్ ఞానఙ్గళాల్ । ఎనైయూழி శెయ్ తవముమ్ ।
సాధనచే పొందదగు జ్ఞానములచే చిరకాలము చేయు తపమును
కిఱికొణ్డు ఇప్పిఱప్పే । శిలనాళిల్ ఎయ్తినన్ యాన్ ।
ఉపాయముచే ఈజన్మయందే స్వల్పకాలముననే పొందితిని నేను

ఉఱి క్కొణ్డ వెణ్ణెయ్ పాల్ । ఒళిత్తు ఉణ్ణుమ్ అమ్మాన్‌పిన్ ।
ఉట్టిలో నుంచిన వెన్నను పాలను దాగి ఆరగించు స్వామి వెంట
నెఱి క్కొణ్డ నెఞ్జనాయ్ । పిఱవిత్తుయర్ కడిన్దే ॥
ప్రపత్తిగల మనస్కుడనై జన్మ దుఃఖము గడిచితిని.

9. కడి వార్ తణ్ అమ్ తుఴాయ్ । కణ్ణన్ విణ్ణవర్ పెరుమాన్ ।
తేనె కారు చల్లని సుందర తులశిగల కృష్ణుడు నిత్యుల స్వామి
పడి వానమ్ ఇఱన్ద । పరమన్ పవిత్తిరన్ శీర్ ।
సాటి వైకుంఠమున లేని అధికుని పావనుని గుణముల
శెడియార్ నోయ్‌కళ్ కెడ । ప్పడిన్దు కుడైన్దు ఆడి ।
దట్టమగు వ్యాధులు చెడ దగ్గరించి అంతట మునిగి
అడియేన్ వాయ్‌మడుత్తు । ప్పరుకి క్కళిత్తేనే ॥
దాసుడను మిక్కిలి దాహముతో త్రాగి గర్వించితిని

*10. కళిప్పుమ్ కవర్వుమ్ అత్తు । పిఱప్పు ప్పిణి మూప్పు ఇఱప్పు అత్తు ।
సంతసమును దుఃఖమును నశించి జన్మ వ్యాధి ముదిమి చావు పోగొట్టి
ఒళికొణ్డ శోతియుమాయ్ । ఉడన్ కూడువతు ఎన్ఱుకొలో ।
ప్రకాశించు తేజోరూపుడై, ఒద్దికతో కూడునది ఎప్పుడో కదా
తుళిక్కిన్ఱ వాన్ ఇన్నిలమ్ । శుడర్ ఆழி శఙ్గు ఏన్ది ।
వర్షించు ఆకసము ఈ భూమి తేజో చక్రము శంఖము ధరించి
అళిక్కిన్ఱ మాయప్పిరాన్ । అడియార్‌కళ్ కుழాఙ్గళైయే ॥
రక్షించుచున్న ఆశ్చర్యచేష్టితుని దాసుల గోష్ఠులను.

*11. కుழాఙ్గొళ్ పేర్ అరక్కన్ । కులమ్ వీయ మునిన్దవనై ।
సైన్యముగల బలుడు రావణుని కులము నశింప కోపించినవానిని
కుழాఙ్గొళ్ తెన్ కురుకూర్ । శడకోపన్ తెరిన్దు ఉరైత్త ।
శ్రీవైష్ణవగోష్ఠిగల సుందర కురుకాపురి శఠకోపులు యోజించి సాదించిన
కుழాఙ్గొళ్ ఆయిరత్తుళ్ । ఇవైపత్తుమ్ ఉడన్ పాడి ।
సమూహపు వేయిలో ఇవి పదియు భక్తితో పాడి
కుழాఙ్గళాయ్ అడియార్ ఉడన్ । కూడినిన్ఱు ఆడుమినే ॥
గోష్ఠియై దాసులతో కూడి సంశ్లేషించి ఆడుడు.

* * * * *


JOTHI 6118




Vishnu in Paramapadam, the Vaishnava heaven,
AKA Vaikuntam.
With His Consorts: Sri, Bhu and Nila Devis and
Nityasuris, Immortals residing permanently in Vishnu's Heaven.




Divyadesam.com

Visit

Swamy Nammazhwar,




Vina.cc

The Birth of Sita Devi - VINA

Visit







Protect A Cow

Paramatma

Visit



Hindu Scriptures

Jivatma & Paramatma |


Visit








MARICHA



VARAHA AVATAR










Swamy Nammazhwar.



THIRUVAIMOZHI 2-3 UNIL

ఊనిల్ పదికంలో

అవతారిక: "వాయుమ్ తిరై ఉగళుమ్" (తి.మొ.2-1) అనే పదికంలో ఆళ్వార్లు అనుభవించిన అనిర్వచనీయమైన భగవద్విశ్లేష దుఃఖాన్ని తీరేటట్లు సర్వేశ్వరుడు దర్శనమిచ్చి, సంశ్లేషించిన కారణంగా తమ ఆనందానుభవాన్ని ఈ పదికంలో వ్యక్తపరుస్తున్నారు.

తి.మొ.(2-3-1) పాశురంలో "ఓ మంచి మనసా! నీ సహాయంతో, ఈ శరీరముతోనే నిత్యసూరిసేవ్యుడైన మధుసూదనుని చేరి సర్వరసానుభుతిని పొందితిని" అని తమ మనసుని ప్రస్తుతించారు.

తి.మొ.(2-3-2) పాశురంలో "నిస్సమాభ్యాధికుడైన ఆ శ్రియఃపతి, నాకు తల్లివలె ప్రియముతో, తండ్రివలె హితముతో, ఆచార్యుని వలె జ్ఞానప్రదాతగా, ఆ స్వామి చేసిన ఉపకారములను దాసుడనైన నేను తెలియజాలను" అని సర్వేశ్వరుని కీర్తిస్తున్నారు శ్రీమత్ శఠకోపమునులు.




DASAVATARALU






THENUM. PAALUM.NEIUM.KANNALUM



MARICHA




VARAHA AVATAR






Jivatma & Paramatma |


AVATHARIKA, PSURAM 1,2



SAJATHITUDU




Mathura Lila: Kubja and our hunchback!!! | Bhagavatam...




Story of Vamana Avatar -





THALLI. THANDRI.





The Birth of Sita Devi - VINA




PADMAJA AMMA GARIKI DASOHAM

ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR









THIRUVAIMOZHI 2-3 UNIL




PASURAM 3,4,5



తి.మొ.(2-3-3) పాశురంలో
"ఎవరికీ తెలియని
విధంగా తన స్వరూపాన్ని
మార్చుకుని, వామనుడిగా
తన దివ్యమఙ్గళతిరుమేనితో
మహాబలిని మోహింపచేసి,
వశపరచుకుని, వంచనతో
మూడడుగులనేలను
యాచించిన ఓ స్వామీ! ఈ
గొప్ప మాయాసంసారమందున్న
అజ్ఞుడనైన నా మనసులో
ప్రవేశించి, కైంకర్యప్రీతిని
కలిగించావు" అనీ...




Vedas Resources
The Story Of Samudra Manthan - The Churning O...
Visit




తి.మొ.(2-3-4) పాశురంలో
"సప్తలోకాలనీ ఆరగించిన ఓ
స్వామీ! నీవు నా ఆత్మతో కలసిన
మహోపకారానికి బదులుగా,
తిరిగి రాకుండనట్లు నా ఆత్మను
సమర్పించాను, కానీ నాకు
అంతరాత్మగా ఉన్న నీకు,... నేను
సమర్పించడమేమిటి, నీవిచ్చిన
వస్తువును నీవే స్వీకరించావు
అంతే" అనీ...
తి.మొ.(2-3-5) పాశురంలో
"అభక్తులెంత జ్ఞానవంతులైనా
వారికి తెలియబడనివాడు,
భక్తులకు మోక్షప్రదాత,
నాకు అమృతమైనవాడు,
సుఖప్రదుడు, వరాహావతారంలో
భూమినుద్ధరించినవాడు అయిన
ఓ స్వామీ! నీ పాదములనే
ఆశ్రయించితిని" అని
సర్వేశ్వరుని కీర్తిస్తున్నారు శ్రీమత్
శఠకోపమునులు.




VAMANA AVATAR



VARAHA AVATAR



Chinnajeeyar.org
Antaryami (God within) or
Visit



VATAPATRASAI



RAVANA N DURYODHANA

PADMAJA AMMA GARIKI DASOHAM



ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR





kazhiyurvaradan - WordPress.co...

LORD KRISHNA GIVES MOKSHA TO A POT |...

# DHADHIPANDA




Facebook

Visit

Sriranga Arangam - Just a look.. Srirangam Arayar...






अनंत शिवाजी देसाई,
मोतीबाजार, मुंबई.




# THIRUVAIMOZHI 2-3 UNIL




KAARMUGIL ( UDHAARYAM)






























DHADHIPANDA





తి.మొ.(2-3-6) పాశురంలో "ఆశ్రితుల పాపములను పోగొట్టి, ఉపాయ-ఉపేయాలు ఆ స్వామియే అనే ధృఢమైన జ్ఞానమునిచ్చి, వారి మనసును విడువక ఉండి, శూర్పణఖను నశింపచేసిన విధంగా ఆశ్రితుల దుఃఖాలను పోగొట్టిన ఉజ్వలుడైన ఆ స్వామిని దాసుడనగు నేను మందే ఆశ్రయించాను" అని తెలిపారు.

తి.మొ.(2-3-7) పాశురంలో "ఆశ్రితులకు చెరకురసంవలె, అమృతము వలె భోగ్యభూతుడా! వీణాగాన మాధుర్య రసభరితుడా! సర్వపాపహరా! నీలమేఘశ్యామా! నా కృష్ణయ్యా! నీవు లేనిదే నిలువలేని నన్ను కటాక్షించు" అని ప్రార్థించారు.

తి.మొ.(2-3-8) పాశురంలో "గోపికలు దాచి ఉంచిన వెన్న, పాలు దొంగిలించి, ఆరగించిన శ్రీకృష్ణుడు, కురుక్షేత్ర యుద్ధసంగ్రామంలో అర్జునుడికి ఉపదేశించిన చరమశ్లోకార్థమైన ప్రపత్తి చేసి, చిరకాల తపఃఫలమైన భగవత్ ప్రాప్తిని.. ఈ జన్మలోనే.. స్వల్పకాలమందే పొందాను" అని ఆనందంగా సర్వేశ్వరుని కీర్తిస్తున్నారు శ్రీమత్ శఠకోపమునులు.


ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR

PADMAJA AMMA GARIKI DASOHAM




PASURAM 6,7,8







## THIRUVAIMOZHI 2-3 UNIL

## PASURAM 9 ,10 . 11



SANKA, CHAKRADHARI


THUZHAI


TEJHORUPUDU


PERUMAAN

ఊనిల్ పదికంలో
తి.మొ.(2-3-9) పాశురంలో
"చల్లని, అందమైన, తేనెలూరే
తులసిమాలాలంకృతుడు,
దేవాదిదేవుడు, పరమపదమందు
కూడా సాటిలేని సర్వోత్కృష్టుడు,
పరమపావనుడైన కణ్ణపిరాన్ దివ్య
కళ్యాణగుణాలను పరిపూర్ణంగా
అనుభవించి, గర్వించాను
(సంతోషించాను)" అని తెలిపారు.
తి.మొ.(2-3-10) పాశురంలో
"సంసారమందలి సుఖదుఃఖాలు,
జననమరణాదులు వీడి,
అప్రాకృత దివ్య తిరుమేనితో
శంఖచక్రధారి, సకలలోక
రక్షకుడైన సర్వేశ్వరుని
భక్తులైన నిత్యసూరుల గోష్ఠిలో
(పరమపదమును) చేరేదెన్నడో?! "
అని ఎదురుచూస్తున్నారు.
తి.మొ.(2-3-11) పాశురంలో "ఓ
భాగవతులారా! రావణాసురుని
సమూలంగా నాశనం చేసిన
శ్రీరాముని గుణకీర్తన చేసే గోష్ఠి
కలిగిన ఆళ్వార్ తిరునగరిలో
వేంచేసిన స్వామి నమ్మాళ్వార్లు
అనుగ్రహించిన తిరువాయ్మొళ్ళి
సమూహాలలోని(100 పత్తులలో)
ఈ పది పాశురాలు భక్తులతో కూడి
గోష్ఠిగా సేవించి ఆనందించండి"
అంటూ అనుగ్రహిస్తున్నారు శ్రీమత్
శఠకోపమునులు.









RAVAN VADH


MAYAPIRAAN




PADMAJA AMMA GARIKI DASOHAM




ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR






**ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR**

# 2-4 ఆడియాడి





ASMAD GURUBHYO NAMAHA

SRIMATHE RAMANUJAYA NAMAHA








2-4 AADIYAADI



PADMAJA AMMA
GARIKI
DASOHAM



## 2 వ పత్తు - 4. ఆడియాడి

అవ:— ఈ తిరువాయ్ మొழிలో, ఆళ్వార్లు నిత్యసూరులతో గూడ శ్రియఃపతిని యనుభవింప యాశపడి యా
వెంటనే లభింపనందున దుఃఖితులై క్షణమాత్రముండలేక తనయవస్థను జెప్పుకొనుటకును సామర్థ్యమ
లేనివారై యుండగా నప్పుడు సమీపమందున్న "శ్రీవైష్ణవులు వీరి యవస్థను సర్వేశ్వరునియొ
విన్నవించు విధమును అన్యాపదేశముగా సాధించుచున్నారు.

*1. ఆడియాడి । అకమ్ కరైన్దు । ఇశై పాడిప్పాడి । కణ్ నీర్ మల్ కి । ఎఙ్గుమ్
నాట్యమాడి మనసు కరిగి స్వరముతో పాడిపాడి కనుల నీళ్ళునిండి అంత
నాడినాడి । నరశిఙ్గా ఎన్ఱు । వాడి వాడుమ్ । ఇవ్వాణుతలే ॥
వెదకి వెదకి నృసింహా అని వాడి వాడును ఈ సుందరముఖి

2. వాళ్ నుతల్ ఇమ్మడవరల్ । ఉమ్మైక్కాణుమ్ ఆశైయుళ్ నైకిన్ఱాళ్ । విఱల్
సుందరముఖి ఈ విధేయబాలిక మిమ్ము చూచెడి ఆశతో కరుగుచున్నది, బలుడు
వాణన్ । ఆయిరమ్ తోళ్ తుణిత్తీర్ । ఉమ్మైక్కాణ । నీర్ ఇరక్కమిలీరే ॥
బాణుని వేయి చేతులు త్రెంచితివి, మిమ్ము చూడ మీరు దయలేనివారైరి.

3. ఇరక్కమ్ మనత్తోడు ఎరియణై । అరక్కుమ్ మెழுకుమ్ । ఒక్కుమ్ ఇవళ్ ।
దుఃఖించు మనసుతో నిప్పువద్ద లక్కతో మైనముతో సమము ఈమె,
ఇరక్కమెழீర్ । ఇతఱ్కు ఎన్ శెయ్ కేన్ । అరక్కన్ ఇలఙ్గై । శెత్తీరుక్కే ॥
దయచూపకుండిరి దీనికి ఏమిచేతును రాక్షసుని లంకను చెడిచిన మీకు

4. ఇలఙ్గై శెత్తవనే యెన్నుమ్ । పిన్నుమ్ వలఙ్గొళ్ । పుళ్ ఉయర్త్తాయ్ ఎన్నుమ్ । ఉళ్ళమ్
లంకను చెడిచినవాడా అనును మరియు బలిష్ఠుడు గరుడధ్వజుడా అనును మనసు
మలఙ్గ । వెవ్వుయిర్ క్కుమ్ । కణ్ణీర్ మికకలఙ్గి । కైక్కూప్పుమ్ నిన్ఱు ఇవళే ॥
కలగ వేడిగ నిట్టూర్చును కన్నీరు పైబడ కలతజెంది నమస్కరించును ఈమె

5. ఇవళ్ ఇరాప్పకల్ । వాయ్ వెరీఇ । తన కువళైయొణ్ । కణ్ణ నీర్ కొణ్డాళ్ । వణ్డు
ఈమె రేయింబగళ్ళు జల్పించి తన కలువవలెఅందమగు కనులనీరుగొనెను తుమ్మెదలు
తివళుమ్ । తణ్ అమ్ తుழாయ్ కొడీర్ । ఎన తవళవణ్ణర్ । తకవుకళే ॥
సంచరించు చల్లని సుందర తులశి యీయరు నా శుద్ధస్వభావుల విధములు.

6. తళవుడైయవనేయెన్నుమ్। పిన్నుమ్మిక విరుమ్బుమ్। పిరాన్ఎన్నుమ్। ఎనతు
దయ కలవాడా అనును మరియు మిక్కిలి ఆశపడదగు ఉపకారకా అనును నా
ఆకవుయిర్క్కు । అముతే ఎన్నుం । ఉళ్ళముక పురుకి। నిన్ఱనళే ॥
అంతరాత్మకు అమృతమా అనును మనసుకరింప కరిగి ఉండి లోపనే

7. ఉళ్ళుళావి । ఉలర్న్దులర్న్దు। ఎన వళ్ళలే । కణ్ణనే ఎన్నుమ్ । పిన్నుమ్
లోనున్నప్రాణము మిక్కిలివాడి నా వుపకారకా కృష్ణా అనును మరియు
వెళ్ళనీర్ । కిడన్దాయ్ ఎన్నుమ్ । ఎన కళ్విదాన్ పట్ట । వఞ్జనైయే ॥
సంద్రజలమున పరున్నవాడా అనును నాకు తెల్పక తాను పడిన వంచన.

8. వఞ్జనేయెన్నుమ్। కైతొழுమ్। తననెఞ్జమ్వేవ। నెడుతుయిర్క్కుమ్। విఱల్
వంచకా అనును నమస్కరించును తన మనసు మండ విట్టూర్చును బలుడు
కఞ్జనై। వఞ్జనైశెయ్దీర్ । ఉమ్మై త్తఞ్జమెన్ఱు ఇవళ్ । పట్టనవే।
కంసుని వంచనచేసిరి మిమ్ము రక్షకులని ఈమె పడినవి.

9. పట్టపోదు। ఎழுపోదు। అఱియాళ్। విరై మట్టలర్। తణ్ తుழாయెన్నుం। శుడర్
అస్తమయకాలముఉదయకాలము ఎరుగదు పరిమళించుతేనెనిండిన చల్లని తులశి అనును, కాంతిగం
వట్ట వాయ్ । నుతి నేమియీర్ । నుమతు ఇట్టమ్ ఎన్గొల్ । ఇవ్వేழైక్కే ॥
గుండ్రని ముఖము పదునగు చక్రముగలవాడా మీ తలపు ఎట్టిది? ఈ చపలకై.

*10. ఏழై పేదై। ఇరాప్పకల్ । తన కేழிల్ ఒణ్ కణ్ణ నీర్కొణ్డాళ్ । కిళర్
చపల బాలిక రేయింబగళ్ళు తన సాటిలేని అందపు కనుల నీరు గొనెను అధిక
వాழ్వై వేవ । ఇలఙ్గై శెత్తీర్ । ఇవళ్ మాழై నోక్కొన్ఱుమ్ । వాట్టినీరే॥
సంపద నశింప లంకను చెడిచితిరి ఈమె లేడి చూపును వాడించితిరి

*11. వాట్టమిల్ పుకழ் । వామననై । ఇశైకూట్టి। వణ్ శడకోపన్ శొల్ । అమైన్ద
వాడుటలేని గుణముల వామనుని రాగము చేర్చి ఉదార శఠకోపులు చెప్పిన అమరిన
పాట్టు ఓర్ । ఆయిరత్తిప్పత్తాల్ । అడి శూట్టలాకుమ్। అమ్ తామమే॥
పాటల సాటిలేని వేయిలో ఈ పదిచే పాదముల చుట్టవచ్చును సుందర మాలను

ఆళ్వార్ తిరువడిగళే శరణమ్.

* * * * *




శ్రీమన్నారాయణ


నమ్మాళ్వార్ లు


పరాంకుశ నాయకి


తల్లి




# THIRUVAIMOZHI 2-4 AADIYAADI








శ్రీమన్నారాయణ



నమ్మాళ్వార్ లు



పరాంకుశ నాయకి



తల్లి




AVATHARIKA, PASURAM 1

ఆడియాడి పదికంలో
అవతారిక: నిత్యసూరులతో కలసి శ్రియఃపతిని అనుభవింప ఆశపడి, అది లభింపక, అతిశయించిన దుఃఖంతో పరాంకుశనాయకి తన స్థితిని తాను చెప్పుకోలేని పరిస్థితులలో, ఆమె తల్లి - సర్వేశ్వరునికి ఈమెను గురించి మొరపెట్టుకుంటున్నది. ఆళ్వార్లు అన్యాపదేశంగా  అనగా పరాంకుశనాయకి తల్లి అవస్థ (తాయ్ మార్ అవస్థ)లో ఈ పదికాన్ని అనుగ్రహించారు.



NRUSIMHA



KOUSALYA, RAMA


తి.మొ.(2-4-1) పాశురంలో "ఓ స్వామీ! ఈ సుందరముఖి నిన్ను విడచి ఉండలేక, నీ గుణ చేష్టితములను అనుసంధిస్తూ నృత్యము చేస్తూ, శక్తి లేక శోకిస్తూ, పాటలు పాడుతూ, నరసింహా! నీవెక్కడ ఉన్నావంటూ విలపిస్తూ, అంతటా వెతుకుతూ, నీవు కానరాక మిక్కిలి వాడిపోవుచున్నది" అంటూ నాయకి తల్లిగా అనుగ్రహిస్తున్నారు శ్రీమత్ శఠకోపమునులు.



RAMA, GUHUDU




VAANUDHAL




SITA, HANUMAN





AADIAADI, PADIPADI




KANULA NEELU NINDI


PADMAJA AMMA GARIKI DASOHAM



ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR



Quora

What does lotus eyes

Visit


@khushhiii_m
Khushi_M

# THIRUVAIMOZHI 2-4 AADIYAADI






తల్లి

ఆడియాడి పదికంలో
తి.మొ.(2-4-2) పాశురంలో "బాణాసురుని వేయిభుజాలన ఛేదించిన ఓ శ్రియఃపతీ! మీ విరహ దుఃఖమును సహించలే మృదుస్వభావి, సుందరముఖీ, మీ సేవను కోరి, లభింపక, దుఃఖితురాలైన ఈమెకు దర్శనమిచ్చుటకు మీకు దయలేదా?!" అనీ...

తి.మొ.(2-4-3) పాశురంలో "ఓ లంకావినాశకా! మీ విరహదుఃఖంతో పరాంకుశ నాయకి అగ్ని దగ్గరున్న లక్కవ మైనంవలె కరిగిపోతున్నా, మీ దయ చూపరే! నేనేమి చేసెదన అనీ...

తి.మొ.(2-4-4) పాశురంలో "ఓ స్వామీ! లంకానాశకా, గరుడధ్వజా, అంటూ నిన్ను పిలచి, నీవు రాని కారణంగా వేడి నిట్టూర్పులు విడుస్తూ, కన్నీరు మున్నీరై నీకు నమస్కరిస్తున్నది" అనీ..

తి.మొ.(2-4-5) పాశురంలో "ఓ స్వామీ! ఈమె రేయింబవళ్ళు నిన్నే జల్పిస్తూ (కలవరిస్తూ) నీ తిరుమేనియందున్న తిరుత్తుళ్జాయి మాలకై ఆశపడి, లభింపక, దుఃఖిస్తున్నా, ఆమెను అనుగ్రహించని నీ దయను నేనేమని వర్ణించను?!"అంటూ పరాంకుశనాయకి తల్లిగా మధనపడుతూ, పరమాత్మను ప్రశ్నిస్తున్నారు శ్రీమత్ శఠకోపమునులు.



AGNI, MINAM



THUMEDHA






## PASURAM 2,3,4,5

SUNDARAMUKHI






VIRAHA VEDANA








THUZHAI



GARUDA



RAMA





JANAKA N SITA

PADMAJA AMMA GARIKI DASOHAM



ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR

తి.మొ.(2-4-6) పాశురంలో
"ఓ స్వామీ! ఈమె మీ
విరహదుఃఖంలో ఓ దయాశీలుడా!
ఆశ్రితవ్యామోహశాలీ!,
అమృతంవలె భోగ్యభూతుడా,
అని మిమ్మల్నే స్తుతిస్తూ,
మనసులోనే బాధపడుతూ
లోలోపలే కృంగిపోతుంది" అనీ...
తి.మొ.(2-4-7) పాశురంలో
"తన మనోవ్యథను నాకు
తెలియనివ్వకుండా, ఈమె నీ
గుణచేష్టితములకు వశపడి,
నీవు లభింపక, తన లోపలుండు
ప్రాణం పోయేలా దుఃఖిస్తూ,
'నా ఉపకారకుడా! కృష్ణా!
క్షీరాబ్ధిశయనా!' అంటూ నీ
తిరునామములే కీర్తిస్తున్నది"
అనీ...


**THIRUVAIMOZHI 2-4 AADIYAADI**

**PASURAM 6,7,8**





తి.మొ.(2-4-8) పాశురంలో
"కంస సంహారకా! ఈమె నిన్ను
వంచకుడా అంటూ, అంజలిచేస్తూ,
నిన్ను లభింపని కారణంగా
దుఃఖాతిశయంతో నిట్టూర్పులు
విడుస్తున్నది, నిన్నే రక్షకుడని
నమ్మిన ఈమె ఇట్టి దుఃఖము
అనుభవించవలసినదేనా?!
"అంటూ పరాంకుశనాయకి
తల్లిగా మథనపడుతూ,
పరమాత్మను ప్రశ్నిస్తున్నారు శ్రీమత్
శఠకోపమునులు.





**KIDANDHAI**








**PIRAAN**






**KANNAN**



**ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR**

**PADMAJA AMMA GARIKI DASOHAM**





# THIRUVAIMOZHI 2-4

## PASURAM 9,10,11

తి.మొ.(2-4-9) పాశురంలో "ఓ చక్రధారీ! ఉదయాస్తమాలను కూడా ఎరుగక, నిత్యమూ నీ దివ్యతిరుమేనియందున్న చల్లని, తేనెలూరే తులసినే స్మరిస్తున్న ఈమె విషయంలో మీ అభిప్రాయమేమి? " అని పరాంకుశనాయకి తల్లి మథనపడుతూ, పరమాత్మను ప్రశ్నిస్తున్నారు.


తి.మొ.(2-4-10) పాశురంలో "లంక ఐశ్వర్యాన్ని నశింపచేసిన ఓ స్వామీ! మీ కళ్యాణ గుణములయందు ఈడుపడి, చాపల్యంతో ఉన్న ఈ బాలిక నామాట వినకుండా శోకిస్తుంది. ఈమె నేత్రసౌందర్యము మాత్రము వాడనివ్వకు" అని తాయ్ మార్ అవస్థలో పరమాత్మను ప్రార్థిస్తున్నారు.

తి.మొ.(2-4-11) పాశురంలో "నిర్దుష్టములైన కళ్యాణగుణములు కల వామనుని విషయమై స్వామి నమ్మాళ్వార్లు అనుగ్రహించిన సమస్తలక్షణములతో కూడిన ఈ పాశురాలను అనుసంధించువారికి భగవత్ కైంకర్యమనే పరమపురుషార్థం అతి సులభంగా లభిస్తుంది" అంటూ ఫలశృతిని కృప చేస్తున్నారు శ్రీమత్ శఠకోపమునులు.



THAN THUZHAI



EVAL MAAZHAI NOOKKONNUM






SUDAR,VATTAVAI, NUTHI NEMIEER







PARAMPADAM



RAVAN VADH




VAMANA AVATAR

PADMAJA AMMA GARIKI DASOHAM




ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR







# ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR

# 2-5 అన్దాముత్తన్బు





ASMAD GURUBHYO NAMAHA

SRIMATHE RAMANUJAYA NAMAHA








2-5 ANDAMATTANBU



PADMAJA AMMA GARIKI DASOHAM



9:22 AM
12 July, 2021
16:12



## 2 వ పత్తు - 5. అన్దామత్తన్పు

అవ:— ఈ తిరువాయిమొళిలో, సర్వేశ్వరుని యొక్క విరహముచే దుఃఖాక్రాన్తులైన యాళ్వార్లు అర్తనాదము చేయుగా, అప్పుడా ధ్వనివిని, నేను అగ్రరక్షకుడనై యుండియు వీరిని సమయమునందు రక్షించక పో యని పశ్చాత్తాపమునొంది యతిత్వరగావచ్చి సర్వేశ్వరుడు సేవ సాధింపగా, నా సర్వేశ్వరుని దివ్య స్వభావ, రూప గుణములనున్ను, దివ్యాయుధ, దివ్యభూషణములనున్ను అనుభవించి తాము పురుషార్థమును సాధించుచున్నారు.

*1. అమ్‌తామత్తు అన్పు శెయ్‌తు । ఎన్ ఆవి శేర్ అమ్మానుక్కు ।
పరమపదమందలి ప్రీతిని చేసి నా ఆత్మను చేరిన స్వామికి
అమ్ తామ వాళ్ ముడి శఙ్గు । ఆళి నూల్ ఆరమ్ ఉళ ।
సుందర మాల వెలుగు కిరీటము శంఖము చక్రము జందెము హారము కలవు
శెన్దామరై త్తడమ్ కణ్ । శెమ్ కని వాయ్ శెఙ్గమలమ్ ।
ఎఱ్ఱతామర విశాల నేత్రములు ఎఱ్ఱని పండువంటిఅధరము ఎఱ్ఱకమలము
శెన్దామరై అడిక్కళ్ । శెమ్పొన్ తిరువుడమ్పే ॥
ఎఱ్ఱతామర పాదములు ఎఱ్ఱబంగరు దివ్యరూపము.

2. తిరువుడమ్పు వాన్‌శుడర్ । శెన్దామరై కణ్ కై కమలమ్ ।
దివ్యవిగ్రహము మిక్కిలి తేజము ఎఱ్ఱతామర కనులు చేతులు కమలము
తిరువిడమే మార్వమ్ । అయనిడమే కొప్పూழ் ।
లక్ష్మీస్థానము వక్షము బ్రహ్మస్థానము నాభి
ఒరువిడము మెన్దై। పెరుమాఱ్ఱు రనేయో।ఒరువిడమొన్ఱిన్ఱి ఎన్నుళ్ కలన్దానుక్కే
వేరొకచోటునాతండ్రియగు నాధునికి రుద్రస్థానము ఒకచోటును తప్పక నాహృదిన కలపినవానికి

3. ఎన్నుళ్ కలన్దవన్ । శెమ్ కని వాయ్ శెమ్‌కమలమ్ ।
నాయందు కలసినవాని ఎఱ్ఱని పండు అధరము ఎఱ్ఱని కమలము
మిన్నుమ్ శుడర్ మలైక్కు । కణ్ పాతమ్ కై కమలమ్ ।
వెలుగు కాంతి కొండకు కనులు పాదములు చేతులు కమలములు
మన్ను మువ్వులకుమ్ । వయిత్తిన్ ఉళ ।
స్థిరమగు మొత్తము ఏడులోకములు గర్భమున గలవు
తన్నుళ్ కలవాతతు । ఎప్పొరుళుమ్‌తాన్ ఇల్లైయే ॥
తనలో కలియనిది ఏవస్తువును లేదు

4. ఎప్పొరుళుమ్ తానాయ్ । మరతకక్కున్ఱమొక్కుమ్ ।
అన్నివస్తువులును తానై మరకతగిరిపోల్పును
అప్పొఴుదైత్తామరైప్పూ । కణ్ పాతమ్ కై కమలమ్ ।
అప్పుడేవిచ్చిన తామరపూవు కనులు పాదములు చేతులు కమలము
ఎప్పొఴుదు నాళ్ తిఙ్గళ్ । ఆణ్డు ఊఴియూఴితొఱుమ్ ।
క్షణములు రోజులు నెలలు వత్సరములు కల్పకల్పములందును
అప్పొఴుదైక్కప్పొఴుదు । ఎన్ ఆరావముతమే ॥
అప్పటికప్పుడు నా అతృప్తామృతము.

5. ఆరావముతమాయ్ । అల్ ఆవియుళ్ కలన్ద ।
అతృప్తామృతమై నీచపు ఆత్మయందు కలసిన
కారార్ కరుముకిల్ పోల్ । ఎన్నమ్మాన్ కణ్ణనుక్కు ।
వర్షోన్ముఖ నీలమేఘమువంటి నా స్వామి కృష్ణునికి
నేరా వాయ్ శెమ్ పవళమ్ । కణ్ పాతమ్ కై కమలమ్ ।
పోలికాదుఅధరముతో ఎఱ్ఱ పగడము కనులు పాదములు చేతులు కమలములో
పేరార నీళ్ ముడి నాణ్ । పిన్నుమ్ ఇఴై పలవే ॥
గొప్పహారముదీర్ఘ కిరీటము మొలత్రాడు మరియు నగలు అనేకము.

6. పలపలవేఆపరణమ్। పేరుమ్‌పలపలవే। పలపలవేశోతి। వడివుపణ్బుఎణ్ణిల్।
అనేకములు ఆభరణములు పేర్లును అనేకములే అనేకములు కాంతిగల రూపముస్వభావము తలచిన
పలపల కణ్డుణ్డు । కేట్టు ఉత్తు మోన్దు ఇన్బమ్ ।
అనేకములు చూచి తిని విని తాకి పీల్చి సుఖము
పలపలవే ఞానముమ్ । పామ్బణై మేలాఱ్కేయో ॥
అనేకములు జ్ఞానములును శేషపాన్పుపై పరున్నవానికి

7. పామ్బణై మేల్ పాఱ్కడలుళ్ । పళ్ళియమర్న్దతువుమ్ ।
శేషపాన్పుపై పాలసంద్రమున పవ్వళించినదియు
కామ్బణై తోళ్ పిన్నైక్కాయ్ । ఏఱు ఉడన్ ఏఴ్ శెత్తతువుమ్ ।
వెదురుబోలు భుజముల నప్పిన్నకై ఎద్దుల ఒకేమారు ఏటిని చంపినదియు
తేన్ పణైయ శోలై । మరామరమేఴ్ ఎయ్‌తతువుమ్ ।
తేనె కొమ్మ తోపగు మద్దులు ఏడును కొట్టినదియు

పూమ్ పిణైయ తణ్ తుఴాయ్ । పొన్ ముడి అమ్ పోర్ఏఱే ॥
అందముగ గ్రుచ్చిన చల్లని తులసి   వెలుగు కిరీటము అందమై పోరుఆబోతు

8. పొన్ముడి అమ్ పోరేఱ్ఱై । ఎమ్మానై నాల్ తడమ్ తోళ్ ।
వెలుగుకిరీటి మిక్కిలి పోరసమర్థుడు నాస్వామి నాల్గు విశాల భుజములు
తన్ ముడివొన్ఱిల్లాత । తణ్ తుఴాయ్మాలైయనై ।
తనకు నాశములేనివాడై చల్లని తులసి మాలగలవాడై
ఎన్ ముడివు కాణాదే । యెన్నుళ్ కలన్దానై ।
నా నీచత చూడక నాయందు కల్సినవాని
శొన్ముడివు కాణేన్ నాన్ । శొల్లువదు ఎన్ శొల్లీరే ॥
చెప్పువిధము ఎఱుగను నేను చెప్పేడిది ఏమి చెప్పుడు.

9. శొల్లీర్ ఎన్నమ్మానై । ఎన్నావి ఆవిదనై ।
చెప్పుడు నాస్వామిని నా ఆత్మకు ఆత్మను,
ఎల్లైయిల్ శీర్ । ఎన్ కరుమాణిక్క చ్చుడరై ।
హద్దులేని గుణుడు నా నీల మాణిక్య తేజాని
నల్ల అముదమ్ । పెఱఱ్కరియ వీడుమాయ్ ।
విలక్షణ అమృతము పొందుటకు దుర్లభమగు మోక్షప్రదుడై
అల్లిమలర్ విరై ఒత్తు । ఆణల్లన్ పెణ్ణల్లనే ॥
తామరపుష్ప పరిమళ సదృశుడు పురుషుడుకాడు స్త్రీయునుకాడు.

*10 ఆణల్లన్ పెణ్ణల్లన్ । అల్లా అలియుమల్లన్ ।
మగకాడు ఆడకాడు తగని నపుంసకుడునుకాడు
కాణలుమ్ ఆకాన్ । ఉళనల్లన్ ఇల్లైయల్లన్ ।
చూచుటకు కాడు ఉన్నవాడుకాడు లేనివాడుకాడు
పేణుఙ్గాల్ పేణుమ్ । ఉరువాకుమ్ అల్లనుమామ్ ।
ఆశించినచో కోరిన రూపమగును, కోరకున్న కన్పించడు
కోణై పెరిదు ఉడైత్తు । ఎమ్బెమ్మానై కూఱుదలే ॥
ప్రయాస మిక్కిలి కలదు నాస్వామిని చెప్పుటలో

*11. కూఱుదల్ ఒన్ఱు ఆరా । క్కుడక్కూత్తఅమ్మానై ।
చెప్పిన ఒకటి తీరని కుంభనర్తకస్వామిని

కూఴితలే మేవి। కుఱుకూర్ చ్చడకోపన్।
చెప్పుటకై యత్నించి కురుకాపురి శఠకోపులు
కూఴిన అన్దాది। ఓర్ ఆయిరత్తుళ్ ఇప్పత్తుమ్।
చెప్పిన అంతమాదియగు సాటిలేని వేయిలో ఈపదియు
కూఴితల్ వల్లార్ ఉళరేల్। కూడువర్ వైకున్దమే॥
చెప్ప సమర్థులు ఉన్నచో చేరుదురు వైకుంఠమే.

ఆఴ్వార్ తిరువడిగళే శరణమ్

* * * * *



dhivya prabandham - Koyil.org

Visit

thiruvAimozhi – 2.5 – andhAmaththanbu – dhivy...



dhivya prabandham - Koyil.org

Visit

thiruvAimozhi – 2.5.1 – andhAmaththu anbu –...





## GAJENDRA MOKSHAM













Made with KINEMASTER












# THIRUVAIMOZHI 2-5

# ANDAMATTANBU

తి.మొ.(2-5-1)
పాశురంలో "పరిశుద్ధమైన నిత్యసూరులయందు చూపే ప్రీతిని గుణహీనుడనైన నాయందు చూపి, నాలో ఆస్వామి ప్రవేశించగా, ఆ స్వామియొక్క శంఖచక్రాది దివ్యాయుధాలు, కిరీటహారాది దివ్యాభూషణాలు, నేత్రాది దివ్యావయవములు ఇప్పుడు మరింతగా ప్రకాశిస్తున్నవి' అని సాయిస్తున్నారు.

తి.మొ.(2-5-2) పాశురంలో "అనన్యప్రయోజనురాలైన లక్ష్మీతాయార్లకు, ప్రయోజనాంతరపరులైన బ్రహ్మరుద్రాదులకు వాసస్థానముగా ఉండే సర్వేశ్వరుడిప్పుడు నా హృదయమును వాసస్థానముగా స్వీకరించాడు" అని ఆనందంతో స్వామి సౌశీల్యాన్ని కీర్తిస్తున్నారు శ్రీమత్ శఠకోపమునులు.


అన్దామత్తన్బు పదికంలో
అవతారిక : గత తి.మొ. **ఆడియాడి** లో సర్వేశ్వరుని విశ్లేష దుఃఖాతిశయములోనున్న ఆళ్వార్ల మొర విని, ఆనాడు గజేంద్రాళ్వాన్ ని అనుగ్రహించిన రీతిలో పరమాత్మ త్వరిత గతిన వచ్చి నిత్యసూరిసమేతుడై దర్శనమివ్వగా, ఆ స్వామి యొక్క స్వరూప, రూప, గుణ, విభూతి, దివ్యచేష్టితములను, తము పొందిన అనుభవాన్ని ఆనందంతో అనుగ్రహిస్తున్నారు.

## AVATHARIKA, PASURAM 1,2



THADAM KAN


semkani vai









GAJENDRA MOKSHAM

















PADMAJA AMMA GARIKI DASOHAM





RUDRUDU




BRAHMA

ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR




**PASURAM 3,4,5**





## THIRUVAIMOZHI 2-5

తి.మొ.(2-5-3) పాశురంలో "సమస్తలోకములకు ఆధారభూతుడైన సర్వేశ్వరుడు నా హృదయంలో ప్రవేశించి మిక్కిలి తేజోవంతమైన తిరుమేనితో, పద్మములను పోలిన దివ్యావయవ సౌందర్యంతో తన సంశ్లేషానందాన్ని అనుగ్రహించారు" అని సాయిస్తున్నారు.

తి.మొ.(2-5-4) పాశురంలో "అప్పుడే వికసించిన తామరలను పోలిన అతి సుందరమైన హస్తపాదాది దివ్యావయవ సౌందర్యంతో, సర్వాంతరాత్మయైన ఆ పరమాత్మ ఎల్లకాలం అనుభవించినా తృప్తి తీరని అమృతం వలె నిరతిశయభోగ్యభూతుడై ఉన్నాడు" అని ఆనందిస్తున్నారు.

తి.మొ.(2-5-5) పాశురంలో "నిరుపమానమైన సౌందర్యంతో, పలు దివ్యాభరణములతో నీలమేఘశ్యాముడైన ఆ శ్రీకృష్ణ పరమాత్మ, గుణహీనుడనైన నా హృదయమందు ప్రవేశించి, ఎంత కాలమనుభవించినా తనివి తీరని పరమానందస్వరూపుడై ఉన్నాడు" అని ఆనందంతో స్వామి సౌశీల్యాన్ని కీర్తిస్తున్నారు శ్రీమత్ శఠకోపమునులు.











**KANN PATHAM KI KAMALAM**






***VATAPATRASAI***








***ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR***

**PADMAJA AMMA GARIKI DASOHAM**

అన్ధామత్తన్బు పదికంలో తి.మొ.(2-5-6) పాశురంలో "అనంతములైన తిరునామములు, దివ్యాభూషణాలు, దివ్యతిరుమేనులు, సమస్త ఇంద్రియములచే కలిగిన జ్ఞాన-సుఖాదులను కల ఆ శేషశాయి, నా మనసునందు ప్రవేశించి మిక్కలి ఆదరంతో వేంచేసియున్నాడు" అని సాయిస్తున్నారు.




THIRUVAIMOZHI 2-5 ANDAMATTANBU

PASURAM 6,7,8

తి.మొ.(2-5-7) పాశురంలో "అందమైన తిరుత్తుళ్హాయి మాలచే అలంకృతమైన ఆధిరాజ్య సూచకమైన దివ్య కిరీటం ధరించిన ఆ సర్వేశ్వరుడు, క్షీరాబ్ధిలో శేషశాయిగా పవళించినది,.. రామావతారంలో సప్త సాలవృక్ష భంజన చేసినది,.. కృష్ణావతారంలో సప్త వృషభ భంజన చేసినది... నాకోసమే" అని ఆనందిస్తున్నారు.


తి.మొ.(2-5-8) పాశురంలో "అపరిచ్ఛేద్యమైన దివ్య గుణ, విగ్రహ, స్వరూపములు కలవాడై, అపరిమిత దోషభూయిష్టమైన నా హృదయమందు వేంచేసి ఉన్న ఆ సర్వేశ్వరుని సౌశీల్య గుణము నాచే చెప్ప సాధ్యముగాక వాచామగోచరమై ఉన్నది, మీకు తెలిస్తే చెప్పండి " అని ఆనందంతో స్వామి సౌశీల్యాన్ని కీర్తిస్తున్నారు శ్రీమత్ శఠకోపమునులు.




SESHASAI



NAPINNA PIRATTI






SUSEELYAM,






SAPTHA SALA VRUKSHA, VRUSHABHA, BANJHANA






PONNMUDI (KEREETAM)



THUZHAI MALAI YANI




PADMAJA AMMA GARIKI DASOHAM

ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR



dhivya prabandham - Koyil.org
thiruvAimozhi – 2.5 – andhAmaththanbu – dhivy...
Visit




## THIRUVAIMOZHI 2-5 ANDAMATTANBU

## PASURAM 9,10,11

అన్డామత్తన్బు పదికంలో
తి.మొ.(2-5-9) పాశురంలో
"నాకు స్వామియై, నాకంతరాత్మ
అయిన నా నీలమాణిక్య
ప్రకాశ స్వరూపుడు, మిక్కిలి
భోగ్యభూతుడు, స్త్రీలకంటే,
పురుషులకంటే విలక్షణమైనవాడు
అయిన ఆ శ్రియఃపతి అనంత
కళ్యాణగుణములను మీరంతా
కలిసైనా స్తోత్రము చేయండి" అని
సాయిస్తున్నారు.

తి.మొ.(2-5-10) పాశురంలో
"స్త్రీ, పుం, నపుంసక లింగములు
కల సమస్త వస్తువులకంటే
విలక్షణమయినవాడు,
బాహ్యేంద్రియములకు
అగోచరుడు, భక్తులకు సులభుడు,
అభక్తులకు దుర్లభుడు,
భక్తులు కోరిన రూపమును
స్వీకరించువాడైన, ఆ శ్రియఃపతి
యొక్క మహిమను చెప్పుట
చాలా కష్టము" అని కృప
చేస్తున్నారు.

తి.మొ.(2-5-11) పాశురంలో
"ఎంతకాలమనుసంధించినను
పూర్తికాని సౌశీల్యాది
గుణములు కల సర్వేశ్వరుని
గురించి అనుగ్రహించిన ఈ
పదికమును అనుసంధించువారు
పరమపదమును పొందుదురు"
అని కురుకాపురిలో వేంచేసిన
శ్రీమత్ శఠకోపమునులు
ఈ దశకానికి ఫలశ్రుతిని
అనుగ్రహిస్తున్నారు.










NA SWAMI (ENAMMANAI)














**ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR**


**PADMAJA AMMA GARIKI DASOHAM**







**ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR**

# 2-6 వైకున్ఠా





ASMAD GURUBHYO NAMAHA

SRIMATHE RAMANUJAYA NAMAHA








2-6 VAIKUNDA



PADMAJA AMMA
GARIKI
DASOHAM



## 2 వ పత్తు - 6. వైకున్దా

అవ:— ఈ తిరువాయ్ మొళిలో, సర్వేశ్వరుడు తనతో సంశ్లేషించి యానందించు విధమును సాధించుచున్నారు.

1. వైకున్దా మణివణ్ణనే । ఎన్ పొల్లా త్తిరుక్కుఱళా ఎన్నుళ్ మన్ని ।
వైకుంఠుడా మణివర్ణుడా నా సుందర శ్రీవామనుడా నాలో స్థిరముగ
వైకుమ్ వైకల్ తోఱుమ్ । అముతాయ వానేఱే ।
వసచు కాలమంతయు అమృతమైన నిత్యసూరినిర్వాహకా
శెయ్‌కుమ్ తావరుమ్ తీమై ఉన్నడియార్కు త్తీర్తు । అశురర్కు త్తీమైకళ్
చేయబడి తప్పని పాపముల నీదాసులకు తీర్చి అసురులకు చెడ్డలను
శెయ్ కున్దా । ఉన్నై నాన్ పిడిత్తేన్ । కోళ్ శిక్కెనవే ॥
చేయుపరిశుద్ధా నిన్ను నేను ఆశ్రయిస్తిని కొనుము శీఘ్రముగ

2. శిక్కెన శిరితు ఓరిడముమ్ । పుఱప్పడా తన్నుళ్ళే । ఉలకుకళ్
దృఢముగ చిన్న ఒక చోటును విడువక తనలో లోకములు
ఒక్కవే విఝుఙ్గి । ప్పుకున్దాన్ పుకున్దతఱ్పిన్ ।
ఒకేమారు మ్రింగి నాలోచేరెను చేరినవెనుక
మిక్క ఞానవెళ్ళ శుడర్ విళక్కాయ్ । త్తుళక్కు అత్తముతమాయ్ । ఎఙ్గుం
మిక్కిలి జ్ఞానప్రవాహ తేజో దీపమై కంపము లేని అమృతమై ఎటున్న
పక్క నోక్కు అఱియాన్ । ఎన్ పైమ్ తామరై క్కణ్ణనే ॥
ప్రక్క చూపు ఎఱుగడు నా సుందర పద్మ నేత్రుడు.

3\. తామరై కణ్ణనై । విణ్ణోర్ పరవుమ్ తలైమకనై । తుళాయ్ విరై
[illegible]
పూమరువు కణ్ణి । ఎమ్పిరానై పొన్మలైయై ।
[illegible]
నామ్ మరువి నన్గు ఏత్తి ఉళ్ళి వణజ్గి । నామ్ మకిళ్న్దు ఆడ । నావల్ల
[illegible]
పా మరువి నిఱ్క తన్ద । పానైయే వళ్ళలే ॥
[illegible]

4\. వళ్ళలే మతుసూతనా । ఎన్మరకతమలైయే । ఉన్నై నినైన్దు
ఉదారుడా మధుసూదనా నా మరకతపర్వతమా నిన్ను తలచ
ఎళ్ళ తన్ద ఎన్దాయ్ । ఉన్నై యెజ్గనమ్ విడుకేన్ ।
వైరాగ్యమిచ్చిన నాస్వామీ నిన్ను ఎట్లు విడుతును
వెళ్ళమేపురై నిన్ పుకళ్ కుడైన్దు ఆడి ప్పాడి। కళిత్తు ఉకన్దుకన్దు ।
సంద్రమువంటి నీ గుణముల మునిగి ఆడి పాడి గర్వించి మిక్కిలిప్రీతితో
ఉళ్ళ నోయ్కళెల్లామ్ తురన్దు । ఉయ్న్దుపోన్దు ఇరున్దే ॥
ఉన్న వ్యాధులన్నియు వీడి ఉజ్జీవించి యుంటిని

5\. ఉయ్న్దుపోన్దు ఎన్ ఉలప్పిలాత। వెమ్తీ వినైకళై నాశమ్ శెయ్తు । ఉన్ష
ఉజ్జీవించి నా అంతములేని క్రూరాగ్ని పాపముల నాశమొనర్చి నీ
అన్దమిల్ అడిమై అడైన్దేన్ । విడువేనో ।
అంతములేని దాస్యమును పొందితిని విడుతునా
ఐన్దు పైమ్ తలై ఆడు అరవణై మేవి । పాఱ్కడల్ యోకనిత్తిరై।
ఐదు విశాలపు తలలు ఆడెడి శేషపాన్పుపై అమరి పాలకడలిన యోగనిద్రను
శిన్దైశెయ్త ఎన్దాయ్ । ఉన్నై శిన్దైశెయ్తుశెయ్తే ॥
చింతించిన నా స్వామీ నిన్ను ధ్యానించి ధ్యానించి

6, ఉన్నైచ్చిన్దైశెయ్తుశెయ్తు। ఉన్ నెడుమా మొళి యిశై పాడియాడి । ఎ
నిన్ను చింతన చేసి చేసి నీ దీర్ఘవ్యాఖ్య "మొళిని" రాగముతో పాడి ఆడి
మున్నై త్తీవినైకళ్ । ముళు వేరరిన్దనన్ యాన్ ।
అనాది క్రూరపాపముల మొత్తము వేరుతో త్రెంచితిని నేను

ఉన్నై చ్చిన్తైయినాల్ ఇకళ్న్ద । ఇరణియన్ అకల్ మార్వమ్ కీణ్డ । ఎన్
నిన్ను మనసుచే అవాదించిన హిరణ్యుని విశాల వక్షము చీల్చిన నా
మున్నై కోళ్ అరియే । ముడియాతదు ఎన్ ఎనక్కే ॥
అనాది లేదా నృసింహా నెరవేరనిది ఏది? నాకు.

7. ముడియాతదెన్ ఎనక్కేల్ ఇని । మువ్వులకుముణ్డాన్ । ఉకన్దువన్దు
అసాధ్యమేది నాకు ఇక మూర్తిగ 3లోకములన్ మింగినవాడు ప్రీతితో వచ్చి
అడియేనుళ్ పుకున్దాన్ । అకల్వానుమల్లన్ ఇని ।
దాసుని హృదిన చేరెను విడువువాడుకాడు ఇక
శెడియార్ నోయ్కళెల్లామ్ తురన్దు । ఎమర్ కీళ్ మేల్ ఎళుపిఱప్పుమ్ ।
దట్టమగు వ్యాధులన్నియు విడిచి నాబంధువుల క్రింద పైన ఏడుతరములవారును
విడియా వెమ్ నరకత్తు ఎన్ఱుమ్ । శేర్తల్ మాఱినరే ॥
వీడని క్రూర నరకమున నెప్పుడును చేరుట మానిరి.

8. మాఱిమాఱి ప్పలపిఱప్పుమ్ పిఱన్దు । అడియై అడైన్దు ఉళ్ళమ్తేఱి ।
మారి మారి అనేక జన్మల పుట్టి పాదముల పొంది మనసు తేలపై
ఈఱిల్ ఇన్బ త్తిరువెళ్ళమ్ । యాన్ మూళ్కినన్ ।
అంతులేని ఆనంద సముద్రమున నేను మునిగితిని
పాఱిప్పాఱి అశురర్ తమ్ । పల్ కుళాఙ్గళ్ నీఱెళ । పాయ్ పఱవైయొన్ఱు
పారిపారి పోయి అసురులయొక్క పలు గుంపులు బూడిదగ జొరబడు గరుడుని
ఏఱి వీ త్తిరున్దాయ్ । ఉన్నై ఎన్నుళ్ నీక్కేల్ ఎన్దాయ్ ॥
ఎక్కి వేంచేసితివి నిన్ను నానుంచి తొలగింపకుము నాస్వామీ

9. ఎన్దాయ్ తణ్ తిరువేఙ్గడత్తుళ్ నిన్ఱాయ్ । ఇలఙ్గై శెత్తాయ్ । మరామరమ్
నాస్వామీ చల్లని వేంకటాద్రిన నుంటివి లంకను చెరచితివి, మద్దుల
పైన్దాళ్ ఏళ్ ఉరువ । ఒరువాళి కోత్త విల్లా ।
మొదళ్ళు ఏడును విరుగ ఒకబాణము గ్రుచ్చిన వింటివాడా
కొన్దుఅలర్ తణ్ అమ్ తుళాయినాయ్ అముతే । ఉన్నై ఎన్నుళ్ళే కుళైత్త ఎమ్
గుత్తులుగల చల్లని సుందర తులశిగలవాడా అమృతమా నిన్ను నాయందు కూర్చిన నా
మైన్దా । వానేఱే । ఇని ఎఙ్గు పోకిన్ఱతే ॥
యౌవనా వైకుంఠపతీ ఇక ఎటకు పోగలవు

*10. పోకిన్ఱకాలఙ్గళ్ పోయకాలఙ్గళ్ । పోకుకాలఙ్గళ్ । తాయ్‌తన్దైయుయిర్
వర్తమానకాలము భూతకాలము భవిష్యత్కాలముల తల్లి తండ్రిప్రాణము
ఆకిన్ఱాయ్ । ఉన్నై నాన్ అడైన్దేన్ విడువేనో ।
అయియున్నావు నిన్ను నేను పొందితిని విడుతునా
పాకిన్ఱతొల్ పుకழ் మూవులకుక్కుమ్ । నాతనే పరమా । తణ్ వేఙ్గడ
వ్యాప్త అనాదిగుణుడా ముల్లోకములకును నాధుడా అధికుడా చల్లని వేంకటాద్రిన
మేకిన్ఱాయ్ । తణ్‌తుழాయ్ విరై నాఱు కణ్ణియనే ॥
ఉన్నవాడా చల్లని తులశి వాసన వాసించు మాలగలవాడా

*11. కణ్ణి త్తణ్ అమ్ తుழాయ్ ముడి । క్కమల త్తడమ్ పెరుమ్
మాలగు చల్లని సుందర తులశీ కిరీటుని తామరవంటి విశాల దీర్ఘ
కణ్ణనై । పుకழ்నణ్ణి త్తెన్ కురుకూర్ । చ్చడకోపన్ మాఱన్ శొన్న ।
నేత్రుని గుణములుగల సుందర కురుకాపురి శఠకోపులు మారన్ చెప్పిన
ఎణ్ణిల్ శోర్విల్ అన్దాది । ఆయిరత్తుళ్ ఇవైయుమ్ ఓర్ పత్తిశై యొడువ్
లెక్కకు తగ్గని అందాది వేయిలో ఇవియు సాటిలేని పది, రాగముతో
పణ్ణిల్ పాడవల్లారవర్ । కేశవన్ తమరే ॥
గానముగ పాడ సమర్థులు కేశవుని భక్తులు.

ఆళ్వార్ తిరువడిగళే శరణమ్

* * * * *























**THIRUVAIMOZHI 2-6 VAIKUNDA**

**AVATHARIKA, PASURAM 1**

తి.మొ.(2-6-1) పాశురంలో
"పరాత్పరుడై, మిక్కిలి
సుందరుడై, అమృతంవలె
భోగ్యభూతుడై, నాయందే
అమరియున్న ఓ స్వామీ!
ఆశ్రితుల పాపములను వారిని
ద్వేషించేవారికి సంక్రమింపచేసి,
వారిని పాపరహితులుగా
చేసే పరమపావనుడా! నిన్ను
ధృఢముగా ఆశ్రయించాను,
నన్ను నమ్మి, స్వీకరింపుము"
అని శ్రీమత్ శఠకోపమునులు ఆ
శ్రియఃపతితో చెప్పుచున్నారు.



వైకున్దా పదికంలో
అవతారిక: గత తి.మొ.లో
పరమాత్మ వచ్చి ఆళ్వార్లతో
కలసిన తర్వాత, ఆ సంశ్లేషం
వలన కలిగిన ప్రీతి సర్వేశ్వరునిదే
అనీ,...
ఆళ్వార్లు మరల తమ నైచ్యాన్ని
అనుసంధించి ఎక్కడ తనకు
దూరమౌతారో అనే స్వామి
భయాన్ని తొలగిస్తూ, "నేను
నిన్ను వదలి పోను" అంటూ
ఆ సర్వేశ్వరునికే ధైర్యం
చెప్తున్నారు ఈ దశకంలో స్వామి
నమ్మాళ్వార్లు.



**VAANEERE**

**VISHNU, INDRA**






Plantsguru
Kunda - Downy Jasmine
Visit



**RAMA, SITA**



**KRISHNA, GOPIKAS**



Antaryamin's Blog - WordPress.... Visit
Sri Rama Commanded Anger to Come –...



GoTravelTrek - WordPress.com Visit
Chitrakoot: Abode of Ram



Chinnajeeyar.org Visit
We often hear about paapam and punyam? |...

**PADMAJA AMMA GARIKI DASOHAM**



**VAMANA**



**VAIKUNDHA, MANIVANNA,**



**ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR**







Temple, Travel and Sport

Visit

Temple, Travel and Sport: Kurugai Kaavalappan Koil



W - Wikipedia

Yamunacharya - Wikipedia

Visit




SrIvaishNava guruparamparai - ...

nAthamunigaL |

Visit






## THIRUVAIMOZHI 2-6 VAIKUNDA

తి.మొ.(2-6-2) పాశురంలో "జగద్రక్షణార్థమై, ఏ ఒక్క భాగాన్ని వదలక సమస్తలోకాలను తనయందుంచుకుని, అన్యపరత(పరాకు) లేకుండా, నా హృదయంలో వేంచేసిన పరమాత్మ.. తన ప్రక్కనే ఉంటూ ఉపచారాలు చేసే శ్రీభూనీళాది పట్టమహిషులను కూడా పట్టించుకోకుండా అత్యంత ప్రీతితో నాయందే దృష్టి నిలిపాడు" అంటూ ఆనందిస్తున్నారు ఆళ్వార్లు.

తి.మొ.(2-6-3) పాశురంలో "పుణ్డరీకాక్షా! అంటూ నిన్ను స్తుతించే నిత్యసూరులకు కూడా నిర్వాహకుడవు, తులసిమాలాలంకృతుడైన బంగారుకొండ వంటివాడవు... మనోవాక్కాయములచేత నేను నిన్ను ఆశ్రయించేటట్లు చేయడమే కాక, ఆనందంతో నృత్యం చేసి, నోరార కీర్తించే విధంగా నాకు కవిత్వాన్ని అనుగ్రహించిన పరమోదారుడవు నీవు" అంటూ పరమాత్మని స్తుతిస్తున్నారు.

తి.మొ.(2-6-4) పాశురంలో "భగవత్ వ్యతిరిక్త విషయముల పట్ల నాకు వైరాగ్యం కలుగ చేసిన అత్యంత ఉదారుడైన ఓ స్వామీ! అనంతమైన నీ కళ్యాణగుణములను ఆడి, పాడి, అనుభవించి, మనోవ్యాధులైన అహంకార-మమకారాలను త్యజించిన నేను.. నిన్ను.. ఎలా విడిచెదను?" అంటూ పరమాత్మకు ధైర్యం చెప్తున్నారు శ్రీమత్ శఠకోపమునులు.



The Spiritual India | Visit

आत्मा का दिव्य शक्ति परमात्मा से ...



**THAMARAI KANNANE**






**MADHUSUDHANA,UDHARUDA,MARAKATHAPARVATHAMA**



**EMPIRANAI, PONMALAIYE ...UZHAI**

**PASURAM 2,3,4**



**MADHUSUDHANA**


Pinterest | Visit

Demon Brothers Madhu-Kaitabh, killed by Lord...



Temple, Travel and Sport | Visit

Temple, Travel and Sport: Kurugai Kaavalappan Koil


Pinterest | Visit

Sriman Naarayana - SriDevi - BhuDevi - AdiSesha | Hindu ...

**PADMAJA AMMA GARIKI DASOHAM**




Wikipedia | Visit

Yamunacharya - Wikipedia



nAthamunigaL |

PhotoGrid

**ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR**






## THIRUVAIMOZHI 2-6 VAIKUNDA

వైకున్ధా పదికంలో
తి.మొ.(2-6-5) పాశురంలో
"క్షీరాబ్ధియందు శేషశాయిగా జగద్రక్షణము గురించి ఆలోచించే ఓ శ్రియఃపతీ! నిన్ను నిరంతరం ధ్యానించి, ఉజ్జీవించి, పాపాలు పోగొట్టుకుని, నీ కైంకర్యాపేక్షతో ఉన్న నేను నిన్నెలా విడిచెదను?" అంటూ పరమాత్మకు ధైర్యం చెప్తున్నారు ఆళ్వార్లు.

తి.మొ.(2-6-6) పాశురంలో
"నిన్ను మనసారా నిందించిన హిరణ్యకశిపుని విశాల వక్షస్థలాన్ని చీల్చిన ఓ నరసింహా! ఆశ్రితపక్షపాతివైన నిన్ను నిరంతరం ధ్యానించి, ఆడి, పాడి, అనాదియైన పాపాలను సమూలంగా పోగొట్టుకున్న నాకు అసాధ్యమైనది ఏదీ లేదు" అంటూ పరమాత్మని స్తుతిస్తూ తృప్తులగుచున్నారు.

తి.మొ.(2-6-7) పాశురంలో
"సర్వేశ్వరుడు సమస్తలోకాలతో సంపూర్ణంగా, అత్యంత ప్రీతితో, నా మనసున వచ్చి చేరాడు, ఇక నా సంబంధ సంబంధీకులందరికీ (21తరాలవారికి) దుఃఖములన్నీ తీరడమే కాక, క్రూరమైన నరకమందు చేరనే చేరరు, ఇక నాకసాధ్యమైనదేమున్నది" అంటూ ఆనందిస్తున్నారు శ్రీమత్ శఠకోపమునులు.



**21 THARALU**








**AZHAGIASINGAR**




**NARASIMHAVAPU SRIMAAN**





**VATAPATRASAI**

**5,6,7 PASURALU**



**PADMAJA AMMA GARIKI DASOHAM**





**ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR**





# THIRUVAIMOZHI 2-6 VAIKUNDA


## 8,9,10,11 PASURALU


వైకున్ఠా పదికంలో
తి.మొ.(2-6-8) పాశురంలో
"శత్రుసంహార స్వభావం కల
గరుడాళ్వార్లను తన పరత్వం
ప్రకాశించే విధంగా అధిరోహించిన
ఓ శ్రియఃపతీ! అనేక జన్మల
అనంతరం, నేను ఈ జన్మలో
నీ నిర్హేతుక కృపకారణంగా నీ
శ్రీపాదములను ఆశ్రయించి
పరమానంద భరితుడనయ్యాను,
ఇక నానుండి దూరం కాకు "
అంటూ పరమాత్మతో చెప్తున్నారు
ఆళ్వార్లు.

తి.మొ.(2-6-9) పాశురంలో
"చల్లని వేంకటాచలమందు
వేంచేసినవాడవై,
లంకానాశకుడవై,
సప్తసాలభంజన చేసినవాడవై,
తులసిమాలాలంకృతుడవై, నాకు
భోగ్యభూతుడవై, నాలో కలసిన
ఓ నిత్యసూరినిర్వాహకా! ఇక
నన్ను వీడుట నీ శక్యము కాదు"
అంటూ తనని విడచిపోవద్దని
పరమాత్మని ప్రార్థిస్తున్నారు.
తి.మొ.(2-6-10) పాశురంలో
"సర్వకాలములయందు నాకు
సర్వవిధరక్షకుడవై, తిరుమలలో
వేంచేసియున్న సకలలోకేశ్వరుడైన
ఓ శ్రియఃపతీ! నిన్నాశ్రయించి,
నీ భోగ్యతలో మునిగిన నేను
నిన్ను విడచెదనా?" అంటూ
పరమాత్మకు విన్నవిస్తున్నారు
శ్రీమత్ శఠకోపమునులు.


తి.మొ.(2-6-11) పాశురంలో
"పరమాత్మ స్వరూపరూపగుణ
విభూత్యైశ్వర్యాదులను ఒక్కటి
కూడా వదలక తామనుభవించి,
మనకు అన్దాదిగా అనుగ్రహించిన
ఈ తి.మొ. వేయిపాశురాలలో ఈ
పది పాశురాలు స్వరయుక్తంగా
గానంచేసేవారు కేశవునికే
భక్తులగుదురు" అంటూ
ఫలశృతిని కృప చేస్తున్నారు
స్వామి మాఱన్ శఠారి
(కురుకాపురీశులైన ఆళ్వార్లు).

**NAMMALWAR**





**ENDAI, AMUTHE,VAANERE, NATHANE, PARAMA**



**VENKATADRI**



**KAKASURA**



**SRIYAHPATI**




**THUZHAI**








**SAPTHASALA BHANJANA**



**GARUDALWAR**

**PADMAJA AMMA GARIKI DASOHAM**



**ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR**









**ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR**

# 2-7 కేశవన్

# బొమ్మల నాలాయిరం





ASMAD GURUBHYO NAMAHA

SRIMATHE RAMANUJAYA NAMAHA








2-7 KESAVAN



PADMAJA AMMA
GARIKI
DASOHAM



## 2 వ పత్తు - 7. కేశవన్ తమర్

అవ:— ఈ తిరువాయ్ మొజిలో సర్వేశ్వరుడు తననుద్ధరించినదియేగాక తనతో జేరిన వారందరి నిన్నియుద్ధరింపగా వానికి తనయందున్నయట్టి ప్రీతిని జూచి సంతుష్టులై వానియొక్క కేశవాదిద్వాదశ నామముల నను సంధించుచున్నారు,

*1. కేశవన్ తమర్ । కీళ్ మేల్ ఎమర్ ఏళెళుపిఱప్పుమ్ ।
కేశవుని భక్తులైరి క్రింద పైన నాబంధువులు ఏడేడు జన్మలవారు,
మా శతిర్ ఇతు పెత్తు । నమ్ముడై వాళ్వు వాయ్క్కిన్ఱవా ।
గొప్ప ఆధిక్యము ఇది పొంది మనయొక్క సంపద వర్ధిల్లుచున్నదే!
ఈశన్ ఎన్ కరుమాణిక్కమ్ । ఎన్ శెమ్ కోల కణ్ణన్ విణ్ణోర్
ఈశుడు నా నీల మాణిక్యము నా ఎఱ్ఱని సుందర నేత్రుడు నిత్యుల

నాయకన్ । ఎమ్పిరాన్ ఎమ్మాన్ । నారాయణనాలే ॥
నాయకుడు నా ఉపకారకుడు నాస్వామి నారాయణునిచే

2. నారణన్ ముழு ఏழులకుక్కుమ్ నాతన్ । వేతమయన్ ।
నారాయణుడు మొత్తము ఏడులోకములకును నాథుడు వేదమయుడు
కారణమ్ కిరిశై కరుమమ్ ఇవై । ముతల్వన్ ఎన్దై ।
కారణము క్రియలు ఫలములు వీనికి కారణుడు నాతండ్రి
శీర్ అణఙ్గు అమరర్ పిఱర్పలరుమ్ । తొழுతుఏత్త నిన్ఱు ।
గుణములుగల నిత్యులు ఇతరులనేకులును ఆశ్రయించి స్తుతింప నుండి
వారణత్తై మరుప్పు ఒశిత్తపిరాన్ । ఎన్ మాతవనే ॥
ఏనుగు దంతము విరిచిన ఉపకారకుడు నా మాధవుడు.

3. మాతవనెన్ఱతేకొణ్డు । ఎన్నై ఇనియిప్పాఱ్పట్టతు ।
మాధవుడన్నదే గాని నన్ను ఇక పైకాలమంతయు
యాతు అవఙ్గళుమ్ శేర్కొడేనెన్ఱు । ఎన్నుళ్ పుకున్దు ఇరున్దు ।
ఎట్టి దోషములను చేరనీయనని నాలో జేరి యుండి
తీతు అవమ్ కెడుక్కుమ్ అముతమ్ । శెమ్తామరైక్కణ్ కున్ఱమ్ ।
పాపముల దోషములు పోగొట్టు అమృతము ఎఱ్ఱ తామర కనుల పర్వతము
కోతు అవమ్ ఇల్ ఎన్ కన్నల్కట్టి । ఎమ్మాన్ ఎన్ గోవిందనే ॥
పాకదోష రసదోషములు లేని నా పటికబెల్లము నాస్వామి నా గోవిందుడు

4. కోవిన్దన్ కుడక్కూత్తన్ । కోవలన్ ఎన్ఱెన్ఱే కునిత్తు ।
గోరక్షకుడు కుంభనర్తకుడు గొల్లడు అనియని గెంతి
తేవుమ్ తన్నైయుమ్ । పాడియాడత్తిరుత్తి । ఎన్నైక్కొణ్డు ఎన్
పరత్వ సౌలభ్యముల పాడి ఆడ దిద్ది నన్నుగాని నా
పావన్దన్నైయుమ్ పాఱక్కైత్తు । ఎమర్ ఏழேழுపిఱప్పుమ్ ।
పాపములను పోగొట్టి నాబంధువుల ఏడేడు తరములను
మేవుమ్ తన్మైయమ్ ఆక్కినాన్ । వల్లన్ ఎమ్పిరాన్ విట్టువే ॥
తనను పొందు స్వభావులుగ చేసెను సమర్థుడు నా స్వామి వ్యాపకుడు

5. విట్టు ఇలఙ్గు శెఞ్జోతి । తామరై పాతమ్ కైకళ్ కణ్గళ్ ।
వికసించి ప్రకాశించు ఎఱ్ఱనికాంతి పద్మమువంటి పాదములు చేతులు కన్నులు
విట్టు ఇలఙ్గు కరుమ్ శుడర్ । మలైయే తిరువుడమ్బు ।
వ్యాపించి ప్రకాశించు నల్లని కాంతిగల పర్వతము తిరుమేను
విట్టు ఇలఙ్గు మతియమ్ శీర్ । శఙ్గు శక్కరమ్ పరుతి ।
వ్యాపించి ప్రకాశించు చంద్రునివంటి అందమగు శంఖము, చక్రము రవివంటిది,
విట్టు ఇలఙ్గు ముడి అమ్మాన్ । మతుశూతనన్ తనక్కే ॥
వ్యాపించి ప్రకాశించు కిరీటపు స్వామి మధుసూదనునికే

6. మతుశూతనై యన్ఱి మత్తిలేన్ ఎన్ఱు । ఎత్తాలుమ్ కరుమమిన్ఱి ।
మధుసూదనునితప్ప మరి లేనివాడనని దేనిచేతను కార్యములేక
తుతి శూఴ్న్ద పాడల్ కళ్ । పాడియాడ నిన్ఱు ఊఴియూఴితోఱుమ్ ।
స్తుతి వ్యాపించిన పాశురములను పాడి యాడ స్థిరముగ కల్ప కల్పములను
ఎతిర్ శూఴల్ పుక్కు ఎనైత్తోర్ పిఱప్పుమ్ । ఎనక్కే అరుళ్ కళ్ శెయ్య
ఎదురుగ చుట్టివచ్చి అనేకముసాటిలేని జన్మల నాకే ఉపకృతులు చేయ
వితి శూఴ్న్దతాల్ ఎనక్కే అమ్మాన్ । తిరివిక్కిరమనైయే ॥
కృప చుట్టుకొన్నది నాకే స్వామి త్రివిక్రమునిది.

7. తిరివిక్కిరమన్ । శెమ్ తామరై క్కణ్ ఎమ్మానెన్ శెమ్ కని వాయ్
త్రివిక్రముడు ఎఱ్ఱ తామర నేత్రుడు నాస్వామి నా ఎఱ్ఱని పండుఅధరుడు
ఉరువిల్ పొలిన్ద వెళ్ళై ప్పళిఙ్గు నిఱత్తన్ । ఎనెన్ఱు । ఉళ్ళి
అందము నిండిన తెల్లని దంతముల రంగువాడు అనియని ధ్యానించి
ప్పరవి పణిన్దు । పల్ ఊఴియూఴి నిన్ పాతపఙ్గయమే ।
స్తుతించి నమస్కరించి అనేక కల్ప కల్పములు నీ పాద పద్మములనే
మరువి త్తొఴు మనమే తన్దాయ్ । వల్లైకాణ్ ఎన్ వామననే ॥
మరిగి సేవించు మనసే యిచ్చితివి శక్తుడవుసుమా నా వామనా

8. వామనన్ ఎన్ మరకతవణ్ణన్ । తామరై క్కణ్ణినన్ ।
వామనుడు నా మరకతవర్ణుడు తామర నేత్రుడు
కామనై ప్పయన్దాయ్ । ఎన్ఱెన్ఱు ఉన్ కఴల్ పాడియే పణిన్దు ।
మన్మథుని కన్నవాడా అనియని నీ పాదముల పాడి నమస్కరించి

తూ మన త్తననాయ్ । పిఱవిత్తుఴది నీఙ్గ । ఎన్నై
పవిత్ర మనస్కుడనై జన్మ దుఃఖములు పోవ నా
త్తీ మనమ్ కెడుత్తాయ్ । ఉనక్కు ఎన్ శెయ్‌కేన్ ఎన్ శిరీతరనే ॥
చెడ్డ మనము పోగొట్టితివి నీకు ఏమి చేతును నా శ్రీధరా!

9\. శిరీతరన్ శెయ్యతామరై క్కణ్ణన్ । ఎన్ఱెన్ఱు ఇరాప్పకల్ వాయ్
శ్రీధరుడు ఎఱ్ఱ తామర కనులవాడు అనియని రేయింబగళ్ళ నోట
వెరీఇ । అలమర్న్దు కణ్గళ్ నీర్‌మల్కి । వెవ్వుయిర్త్తు ఉయిర్త్తు ।
పలికి తల్లడిల్లి కన్నుల నీరు స్రవింప వేడినిట్టూర్పు విడిచి
మరీఇయ తీవినై మాళ ఇన్బమ్ వళర । వైకల్ వైకల్
స్థిరమగు క్రూరపాపము నశింప ఆనందము పెరుగ సర్వకాలము
ఇరీఇ । ఉన్నై ఎన్నుళ్ వైత్తనై । ఎన్ ఇరుడీకేశనే ॥
స్థాపించి నిన్ను నా మనసున ఉంచితివి నా హృషీకేశుడా

10\. ఇరుడీకేశన్ ఎమ్పిరాన్ । ఇలఙ్గై అరక్కర్ కులమ్ ।
హృషీకేశుడు నా కుపకారుడు లంకలోని రక్కస కులపు
మురుడు తీర్త్త పిరాన్ ఎమ్మాన్ । అమరర్ పెమ్మాన్ ఎన్ఱెన్ఱు ।
క్రూరుని చంపిన ఉపకారకుడు నాస్వామి నిత్యుల నాథుడు అనిఅని
తెరుడియాకిల్ నెఞ్జే వణఙ్గు । తిణ్ణమ్ అఱియఱిన్దు ।
జ్ఞానమున్నచో మనసా దండమిడుము ధృఢముగ తెల్సి తెల్సి
మరుడియేలుమ్ విడేల్ కణ్డాయ్ । నమ్పిపఱ్పనాపనైయే ॥
భ్రమగల్గియేని విడువకుము సుమా పూర్ణుడు పద్మనాభుని.

11\. పఱ్పనాపన్ ఉయర్వఱ ఉయరుమ్ । పెరుమ్ తిఱలోన్ ।
పద్మనాభుడు ఇతరాధిక్యములేక వర్థిల్లు గొప్ప బలుడు
ఎఱ్పరన్ ఎన్నై ఆక్కిక్కొణ్డు । ఎనక్కే తన్నైత్తన్ద
నాయందాసక్తుడు నన్ను సృజించి నాకే తనను ఇచ్చిన
కఱ్పకమ్ । ఎన్ అముతమ్ కార్‌ముకిల్ పోలుమ్ । వేఙ్గడనల్
కల్పకము నా అమృతము వర్షుక మేఘమును పోలు వేంకటమంచి
వెఱ్పన్ । విశుమ్పోర్ పిరాన్ । ఎన్దై తామోదరనే ॥
పర్వతవాసి నిత్యుల ఉపకారకుడు నాతండ్రి దామోదరుడు


12. తామోతరనై త్తనిముతల్వనై । ఞాలముణ్డవనై ।
దామోదరుని అద్వితీయకారణుని భూమినిమ్రింగినవానిని
ఆమోతరమ్ అఱియ । ఒరువర్కు ఎణ్ణి తొఴుమవర్కళ్ ।
సాధ్యమాత్రభావము నెఱుగ ఒకరికిని అని ఆశ్రయించువారు
తామోతరన్ ఉరువాకియ । శివఱ్కుమ్ తిశైముకఱ్కుమ్ ।
దామోదరునికి శరీరమగు రుద్రునికి బ్రహ్మకును
ఆమో తరమఱియ । అమ్మానై ఎన్ ఆఴివణ్ణనైయే ॥
సాధ్యమా అధిక్యమెఱుగ స్వామిని నా సముద్రవర్ణుని

*13 వణ్ణ మా మణి చ్చోతియై । అమరర్ తలైమకనై ।
వర్ణము గొప్ప మణి తేజము, నిత్యసూరి నిర్వాహకుని
కణ్ణనై నెడుమాలై । తెన్ కురుకూర్ చ్చటకోపన్ ।
కృష్ణుని ఆశ్రితవ్యామోహుని అందమగు కురుకాపురి శఠకోపులు
పణ్ణియ తమిఴ్ మాలై । ఆయిరత్తుళ్ ఇవై పన్నిరణ్డుమ్ ।
సాధించిన ద్రవిడమాల వేయిలో ఇవి పన్నెండును
పణ్ణిల్ పన్నిరునామప్పాట్టు । అణ్ణల్ తాళ్ అణైవిక్కుమే ॥
గానమున ద్వాదశనామపుపాటలు స్వామిపాదముల పొందించును.

ఆళ్వార్ తిరువడిగళే శరణమ్

* * * * *







కేశవనామములు (తిరుమణి ధారణ సమయంలో సేవించవలసినలవి):

1) ఓం కేశవాయ నమః
2) ఓం నారాయణాయ నమః
3) ఓం మాధవాయ నమః
4) ఓం గోవిందాయ నమః
5) ఓం విష్ణవే నమః
6) ఓం మధుసూదనాయ నమః
7) ఓం త్రివిక్రమాయ నమః
8) ఓం వామనాయ నమః
9) ఓం శ్రీధరాయ నమః
10) ఓం హృషీకేశాయ నమః
11) ఓం పద్మనాభాయ నమః
12) ఓం దామోదరాయ నమః

తాయార్ల తిరునామములు (శ్రీచూర్ణ ధారణ సమయంలో సేవించవలసినవి):

1) ఓం శ్రియై నమః
2) ఓం అమృతోద్భవాయై నమః
3) ఓం కమలాయై నమః
4) ఓం చంద్రశోభిన్యై నమః
5) ఓం విష్ణుపత్న్యై నమః
6) ఓం వైష్ణవ్యై నమః
7) ఓం వరారోహాయై నమః
8) ఓం హరివల్లభాయై నమః
9) ఓం శార్ఙ్గిణ్యై నమః
10) ఓం దేవదేవికాయై నమః
11) ఓం మహాలక్ష్మ్యై నమః
12) ఓం సురసుందర్యై నమః

**ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR**





# 2-7 KESAVAN




Divyadesam.com Visit
Swamy Nammazhwar, Maran, Nammazhvar,...

AVATHARIKA

అవతారిక: సర్వేశ్వరుడు తన పైననే కాక తన సంబంధ సంబంధీకులందరిపైనా తన అనుగ్రహవర్షాన్ని కురిపించినందుకు తృప్తితో ఆ పరమాత్మ గుణచేష్టితములను తెలియచేసే ద్వాదశనామాలతో శ్రియఃపతిని కీర్తించి అనుభవిస్తున్నారు ఈ తి.మొ.లో ఆళ్వార్లు. అందుకే **ఈ పదికంలో మొత్తం 13పాశురాలు (ద్వాదశనామాలు+ఫలశ్రుతి) ఉన్నాయి. ఈ పాశురాలు నిత్యం ద్వాదశ ఊర్ధ్వపుండ్రధారణ సమయంలో సేవించవలసినవి.** ఆళ్వార్ల యొక్క నెడుమాఱ్కడిమై తి.మొ.(8-10) అయితే **ఈ పదికాన్ని(2-7) సర్వేశ్వరుని యొక్క నెడుమాఱ్కడిమై** అని అంటారు.

"కేశవ" అంటే కేశి అనే రాక్షసుని సంహరించిన వాడని, "నారాయణ" అంటే ప్రతీ వస్తువుకు లోపల మరియు వెలుపల కూడా ఉండి ఆయా వస్తువులను నిలుపుచున్నవాడని, "మాధవ" అంటే లక్ష్మి యొక్క భర్త అని, "గోవింద" అంటే ఆవులను, భూమిని, వేదములను, వేద పండితులను రక్షించే వాడని, "విష్ణువు" అంటే సర్వ వ్యాపకుడైన వాడని, "మధుసూదన" అంటే మధువు అనే రాక్షసున్ని వధించిన వాడని,"త్రివిక్రముడు" అంటే మూడు అడుగులతో సర్వ లోకములు కొలిచిన వాడు అని, "వామనుడు" అంటే చిన్న బ్రహ్మచారి రూపము ధరించిన వాడు అని, "శ్రీధర" అంటే లక్ష్మీదేవిని వక్షస్థలమున కలిగినవాడు అని, "హృషీకేశ" అంటే సర్వ ప్రాణుల ఇంద్రియములకు అధిపతి అని, "పద్మనాభ" అంటే బ్రహ్మకు కూడా ఉత్పత్తి స్థానమైన పద్మమును తన నాభి యందు కలిగిన వాడు అని, "దామోదర" అంటే యశోదచే త్రాటితో రోటికి కట్టబడిన వాడు అని, "శ్రీ కృష్ణ" అంటే తాను ఆనంద స్వరూపుడు అయి అందరికీ ఆనందాన్ని ఇచ్చే వాడు అని అర్థము, అని








Tentaran.com Visit
how was Ravana's funeral rites performed | Ramayan...


RAVAN, JATAYUVU





Gyanopadesam - WordPress.com Visit
SIGNIFICANCE OF THIRUMAN-SRICHURNAM – Gyanopadesam



Indic Today Visit
Mahabharata Metaphors: Markandeya, The Sage Who...



Lord Rama (श्रीराम) Visit
Friendship of Śrī Rāma & Sugreeva, and Vāli Vadh by...



Pakka Patriot Visit
Vibhishana, the younger brother of Ravana who...





Tentaran.com Visit
how was Ravana's funeral rites performed | Ramayan...

PADMAJA AMMA GARIKI DASOHAM



ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR







**2-7 KESAVAN**

**PASURAM 1**


తి.మొ.(2-7-1) పాశురంలో "సర్వేశ్వరుడు, నా నీలమణివర్ణుడు, పుణ్డరీకాక్షుడు, నిత్యసూరినిర్వాహకుడు, నా ఉపకారకుడు, నా స్వామి అయిన నారయణుని చేతనే నా సంబంధ సంబంధీకులందరూ కేశవుని భక్తులయ్యారు. ఆహా! ఏమి సర్వేశ్వరుని ఆదరాతిశయం(శ్రీ వైష్ణవ సంపద)" అంటూ తృప్తులగున్నారు ఆళ్వార్లు.



**AACHARYA**



**21 GENERATION'S**






freeflow
Krishna-Kesi-vadh-indian-






**KESAVA**






**PUNDARIKAKSHA**



**BHISHMA, ARJUNA**





**NARAYANA**

**PADMAJA AMMA GARIKI DASOHAM**



**ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR**






JEEYAR


D. NEROY






# 2-7 KESAVAN


# PASURAM 2,3

తి.మొ.(2-7-2) పాశురంలో
"సకలలోకేశ్వరుడు,
వేదప్రతిపాద్యుడు,
యాగాది సకల కార్యములు
చేయించువాడు, స్వర్గాది
సకలఫలప్రదాత,
నిత్యసూరులే కాక అందరిచే
ఆశ్రయింపబడినవాడు,
శ్రీకృష్ణ పరమాత్మగా
కువలయాపీడసంహారకుడు,
నాకుపకారకుడు ఆ మాధవుడే
నన్నేలిన నా స్వామి" అంటూ
కీర్తిస్తున్నారు ఆళ్వార్లు.

తి.మొ.(2-7-3) పాశురంలో
"మాధవా అన్నంతనే నా
పాపాలన్నీ పోగొట్టి, ఇకపై
నేను దుఃఖపడకుండా, నా
హృదయంలో సుప్రతిష్ఠుడై
వేంచేసి ఉన్న ఆ గోవిందుడు
దోషరహితుడై, పటికబెల్లం వలె
నాకు భోగ్యభూతుడై ఉన్నాడు"
అంటూ స్తుతిస్తున్నారు శ్రీమత్
శఠకోపమునులు.







GOVINDA


PUNDARIKAKSHUDU








SRIYAHPATI



















KUVALAYAPEEDANAM









VEDHA PRATHIPADHYUDU



UPAADANA,
NIMITHA,SAHAKARI




PADMAJA AMMA
GARIKI DASOHAM



ADIYEN NAMBURU
SIRISHA RAMANUJA
DASI GUNTUR











Detechter

Visit

The Story of Madhu and Kaitabha - Asuras Created...













7 KARUPPURAM





KAKASURA









## THIRUVAIMOZHI 2-7 KESAVAN

కేశవన్ పదికంలో
తి.మొ.(2-7-6) పాశురంలో
"మధుసూదనుడే
పరమప్రాప్యము అని నమ్మి,
అనన్యప్రయోజకుడనై, ఆస్వామి
గుణకీర్తన చేసి, ఆడి-పాడునటుల
నన్ను దిద్దుబాటు చేయుటకై ఆ
పరమాత్మ నేను జన్మించినపుడల్లా
తానూ అనేక అవతారలనెత్తి
నన్ను చుట్టుముట్టి, తన నిర్హేతుక
కృపతో ఆ త్రివిక్రముడే నా స్వామి
అని తెలియపరిచాడు" అంటూ
సంతృప్తులగుచున్నారు.


తి.మొ.(2-7-7) పాశురంలో
"ఓ వామనా! త్రివిక్రముడు,
పుణ్డరీకాక్షుడు, అందమైన
దంతపంక్తితో ఎర్రనిపండు వంటి
అధరములు కలవాడు... అంటూ
నా స్వామియైన నిన్ను ధ్యానించి,
స్తుతించి, నమస్కరించి, నీ
పాదపద్మములనే స్థిరంగా
ఆశ్రయించెడి మనసునిచ్చిన
సమర్ధుడవు" అంటూ
కీర్తిస్తున్నారు ఆళ్వార్లు.
తి.మొ.(2-7-8) పాశురంలో
"వామనుడా, నా మరకతవర్ణుడా,
పుణ్డరీకాక్షా, మన్మధజనకా,  అని
మనోవాక్కాయములచే నిన్ను
కీర్తించే పరిశుద్ధ మనసునిచ్చి, నా
చెడు మనసును పోగొట్టిన నా
శ్రీధరా! నీకు నేనేమి ప్రత్యుపకారం
చేయగలను" అంటూ
తల్లడపడుచున్నారు శ్రీమత్
శఠకోపమునులు.



VAMANA



MADHUSUDHANA



PUNDARIKAKSHA

MARAKATHAMANI







SRIDHARA




KAKASURA









PASURAM 6,7,8

ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR

PADMAJA AMMA GARIKI DASOHAM







# THIRUVAIMOZHI 2-7 KESAVAN

## PASURAM 9,10,11

కేశవన్ పదికంలో
తి.మొ.(2-7-9) పాశురంలో
"శ్రీధరా!, పుణ్డరీకాక్షా!
అంటూ రేయింబవళ్ళు నీ
తిరునామములనే జల్పిస్తూ,
నిన్నే వెతుకుతూ, కన్నీటి
పర్యంతమై, వేడి నిట్టూర్పులతో,
తీవ్రమైన దుఃఖంతో ఉన్న
(ఆడియాడి నాటి స్థితి) నాలో
ఆ దుఃఖాన్ని పోగొట్టడమే
కాక ఆనందముప్పొంగే
విధంగా (అన్దామత్తన్బు స్థితి)
సర్వకాలములయందు నిన్ను
నాలోనే స్థిరంగా ఉంచావే...
నా హృషీకేశా!" అంటూ
సంతృప్తులగుచున్నారు.

తి.మొ.(2-7-10) పాశురంలో
"హృషీకేశా! నాఉపకారకా!
లంకలోనున్న క్రూర రావణుడ్ని
సంహరించినవాడా!
నిత్యసూరినిర్వాహకా!
అంటూ పూర్ణుడు,
పద్మనాభుడైన నా స్వామిని....
నీవు జ్ఞానకలదానివైతే,
అయోగ్యతానుసంధానం
చేయకుండా, ధృఢంగా,
విడువకుండా ఆశ్రయించవే
ఓ మనసా! " అంటూ తమ
మనసుకు ఉపదేశం చేస్తున్నారు
ఆళ్వార్లు.

తి.మొ.(2-7-11) పాశురంలో
"పద్మనాభుడు, అపరిచ్ఛిన్న
అతిశయం కలవాడు, గొప్ప
బలవంతుడు, నాయందు
ఆసక్తి కలవాడు, నన్ను
దాసునిగా స్వీకరించినవాడు,
తననే నాకిచ్చిన కల్పవృక్షం
వంటివాడు, నా భోగ్యభూతుడు,
కారుమేఘము వలె
వేంకటాచలమందు నిలచినవాడు,
నిత్యసూరులకు ఉపకారకుడు,
నా దామోదరుడు" అంటూ ఆ
పరమాత్మ సౌలభ్యాన్ని, తనపై
ఆ స్వామికి గల వ్యామోహాన్ని
తెలియచేస్తున్నారు శ్రీమత్
శఠకోపమునులు.

SRIDHARA






HRISHIKESA






Oneindia Telugu
జ్ఞాన (కర్మ) ఇంద్రియాలు | The 5 sense organs in ...
Visit




DAMODARA



TRIVIKRAMA



PADMANABHA




PUNDARIKAKSHUDU









కల్పవృక్షం



VATAPATRASAI

PIRAAN






YouTube
Stotra Ratnam - Sri Yaamunacharya -...
Watch

VENGADANAL VERPAN


PADMAJA AMMA GARIKI DASOHAM



ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI



SRIDHARA
HRISHIKESA
DAMODARA
TRIVIKRAMA
PADMANABHA

**DAMODARA**







**NITYA SURI NIRVAHAKUDU**







**VATAPATRASAI**




## THIRUVAIMOZHI 2-7 KESAVAN



12,13 PASURALU


తి.మొ.(2-7-13) పాశురంలో "గొప్పకాంతి కలిగిన నీలమణి వంటి తేజోమూర్తి, నిత్యసూరి నిర్వాహకుడు, అత్యంత సులభుడు, ఆశ్రిత వ్యామోహశీలి అయిన ఆ శ్రియఃపతిని గురించి అందమైన ఆళ్వార్ తిరునగరిలో వేంచేసిన స్వామి నమ్మాళ్వార్లు ద్రవిడంలో కూర్చిన వేయి పాశురాలలో ఈ ద్వాదశనామముల పాటలైన ఈ 12 పాశురాలు సేవించినవారు ఆ కేశవుని శ్రీపాదములు చేరి, భక్తులగుదురు" అంటూ ఫలశ్రుతిని తెలియచేస్తున్నారు శ్రీమత్ శఠకోపమునులు.

కేశవన్ పదికంలో తి.మొ.(2-7-12) పాశురంలో "దామోదరుడై, అద్వితీయకారణుడై, భూమిని మ్రింగినవాడైన (ప్రళయకాలంలో జగద్రక్షణార్థమై) సర్వేశ్వరుని వైభవమును తెలుసుకొనుట ఎవరికైనా సాధ్యమా... అంటూ నమస్కరించేటువంటి, ఆ దామోదరునికే శరీరంగా ఉన్నటువంటి.. బ్రహ్మరుద్రులకు కూడా సాధ్యము కానంత గొప్ప వైభవం.. సముద్రవర్ణుడైన నా స్వామిది " అంటూ స్వప్రయత్నంతో పరమాత్మను దర్శించుట అసాధ్యం అని తెలియచేస్తున్నారు.




KANNANAI, NEDUMALAI

PASURAM 12,13





DAMODARA








NITYA SURI NIRVAHAKUDU







VATAPATRASAI

PADMAJA AMMA GARIKI DASOHAM



AAZHIVANNANAIYE



ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR










# ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR

# 2-8 అణ్వైవదు

# బొమ్మల నాలాయరం





ASMAD GURUBHYO NAMAHA

SRIMATHE RAMANUJAYA NAMAHA










**2-8 ANAIVADU**

PADMAJA AMMA
GARIKI
DASOHAM



## 2 వ పత్తు - 8. అణైవతు

అవ:— ఈ తిరువాయ్మొళియందు సర్వేశ్వరునియొక్క మోక్షప్రదత్వము ననుభవించి ప్రీతియుక్తులై, ఓ చేతనులారా! మీరుగూడ సంసారదుఃఖమును వదలి మోక్షమును బొందవచ్చును. సర్వేశ్వరుని యాశ్రయింపుడని సంసారులకుపదేశించి, యది వ్యర్థమగుటచే, వీరివలెగాక, మనము భగవదేక భోగులమైతిమిగదాయని, యిందు సంతుష్టులగుచున్నారు.

1. అణైవతు అరవు అణైమేల్ । పూమ్ పావై యాకమ్
చేరుట శేష శయ్యపై, శ్రీదేవి వక్షము

పుణర్వతు । ఇరువర్ అవర్ । ముతలుమ్ తానే ।
కౌగిలించుట, ఇరువురగువారికి కారణము తానే,

ఇణైవనామ్ ఎప్పొరుట్కుమ్ । వీడు ముతలామ్ ।
కారణుడుతానే ఎట్టివస్తువులకును మోక్ష కారణుడు
పుణైవన్ । పిఱవి క్కడల్ నీన్దువార్క్కే ॥
తెప్పగును జన్మ జలధి దాటువారికి

2. నీన్దుమ్ తుయర్ ప్పిఱవి । యుట్పడ మత్తు ఎవ్వెవైయుమ్ ।
దాటించును దుఃఖమయ జన్మల జేరిన తక్కిన ఎట్టివైనను
నీన్దుమ్ తుయర్ ఇల్లా । వీడు ముతలామ్ ।
దాటించును దుఃఖము లేని మోక్షమునకు కారణమగును
పూన్దణ్ పునల్ పొయ్కై । ఆనై ఇడర్ కడిన్ద ।
పూలచల్లని నీటి సరసున ఏనుగు దుఃఖము పోగొట్టిన
పూన్దణ్ తుழாయ్ । ఎన్ తనినాయకన్ పుణర్ప్పే ॥
అందమగుచల్లనితులశిగల నా సాటిలేని నాయకుని సంబంధమే.

3. పుణర్క్కుమ్అయనామ్ । అழிక్కుమ్ అరనామ్ ।
సృజించెడి బ్రహ్మయగును సంహరించెడి రుద్రుడగును
పుణర్త్త తన్ ఉన్దియోడు । ఆకత్తు మన్ని ।
సృజించిన తన నాభితో శరీరమున వసించి
పుణర్త్త తిరువాకి । త్తన్ మార్విల్ తాన్శేర్ ।
చేరియున్న లక్ష్మిగల్గి తన వక్షమున తనకుతగిన
పుణర్ప్పన్ పెరుమ్పుణర్ప్పు । ఎఙ్గుమ్ పులనే ॥
చేష్టలవాని దివ్య చేష్టలు అంతటను ప్రసిద్ధము.

4. పులన్ ఐన్దు మేయుమ్। పొఱియైన్దునీఙ్గి। నలంఅన్దమ్ఇల్ల తుఓర్। నాడుపుకువీర్।
ఇంద్రియములచే గ్రహించు విషయములైదునుతొలగి ఆనందపుటవధి లేని యొక దేశము చేరువారు
అలమర్న్దు వీయ। అశురరై శెత్తాన్। పలమున్దుశీరిల్ । పడిమిన్ ఓవాతే॥
భ్రమ నశింప అసురుల చంపినవాని అనేకములనాదిగుణముల ప్రవేశింపుడు ఎడతెగక

5. ఓవా త్తుయర్ ప్పిఱవి। యుట్పడ మత్తెవ్వైయుమ్ ।
ఎడతెగని దుఃఖపు జన్మలు మొదలగు తక్కిన అన్నిటికిని
మూవా త్తనిముతలాయ్। మూవులకుమ్ కావలోన్ ।
నాశములేని సాటిలేని కారణుడు ముల్లోక రక్షకుడు

మావాకి ఆమైయాయ్। మీనాకి మానిడమామ్। తేవాతితేవ పెరుమాన్। ఎన్ తీర్తనే
హయగ్రీవుడై కూర్మమై మత్స్యమైమనుష్యుడై (కృష్ణుడై) బ్రహ్మాదులకు అధిపతి నా పవిత్రుడు

6. తీర్తన్ ఉలకు అళన్ద। శే అడిమేల్ పూమ్ తామమ్।
పవిత్రుని లోకము కొలిచిన సుందర పాదములపై పుష్ప మాల
శేర్తి అవై। శివన్ ముడిమేల్ తాన్ కణ్డు।
చేర్చి అవియే శివుని నెత్తిన తాను చూచి
పార్తన్ తెళిన్దొళిన్ద। పైమ్ తుழాయాన్ పెరుమై।
పార్థుడు తెల్చికొనిన పచ్చని తులశిగలవాని పరత్వము
పేర్తుమ్ ఒరువరాల్। పేశ క్కిడన్దతే॥
తక్కిన ఒకరిచే చెప్పదగియున్నదా.

7. కిడన్దు ఇరున్దు నిన్ఱు అళన్దు। కేழలాయ్ క్కీழ్ పుక్కు।
పరుండి కూర్చుని నిల్చి కొలిచి వరాహమై క్రింద జేరి
ఇడన్దిడుమ్। తన్నుళ్ కరక్కుమ్ ఉమిழుమ్।
పెరకీసియు తనలో దాచియు ఉమ్మియు
తడమ్ పెరుమ్ తోళ్ ఆర త్తழువుమ్। పారెన్నుమ్
విశాలపు గొప్ప చేతులార కౌగలించును భూమియను
మడన్దైయై। మాల్ శెయ్కిన్ఱ మాల్। ఆర్ కాణ్బారే॥
స్త్రీని స్వామిచేయుచున్న వ్యామోహములు ఎవరు తెలియుదురు

8. కాణ్బార్ ఆర్ ఎమ్మీశన్। కణ్ణనై ఎన్ కాణుమాఱు।
తెలియువారెవరు నాస్వామిని కృష్ణుని ఏది తెలియువిధము
ఊణ్ పేశిల్। ఎల్లావులకుమ్ ఓర్ తుత్తు ఆత్తా।
ఆహారము చెప్పినచో సకలలోకమును ఒక ముద్దకు రాదు
శేణ్బాల వీడో। ఉయిరో మత్తు ఎప్పొరుట్కుమ్।
శ్రేష్ఠ వైకుంఠమో ముక్తాత్మలో తక్కిన ఎట్టి వస్తువులకును
ఏణ్బాలుమ్ శోరాన్। పరన్దు ఉళనామ్ ఎఙ్గుమే॥
అణువైన విడువక వ్యాపించి ఉన్నాడు అంతటను

9. ఎఙ్గుమ్ ఉళన్ కణ్ణన్ ఎన్ఱ। మకనై క్కాయ్న్దు।
అంతట ఉన్నాడు కృష్ణుడు అన్న పుత్రుని కోపించి

ఇజ్గు ఇల్లై ఆల్ ఎన్ఱు । ఇరణియన్ తూణ్ పుడైప్ప ।
ఇచ్చట లేదు ఓహో అని హిరణ్యుడు స్తంభము కొట్టగా
అజ్గు అప్పొఴుతే । అవన్ వీయ త్తోన్ఱియ ।
అచ్చట అప్పుడే వాడు చావ అవతరించిన
ఎన్ శిజ్గప్పిరాన్ పెరుమై । ఆరాయుమ్ శీర్‌మైత్తే ॥
నా నృసింహుని మహిమ విచారింపదగు స్వభావమా.

*10. శీర్‌మైకొళ్ వీడు । శువర్క్క నరకు ఈఱా ।
మహిమగల మోక్షము, స్వర్గము నరకము నశింప
ఈఱైక్కొళ్ తేవర్ । నడువా మత్తు ఎప్పొరుట్కుమ్ ।
కృపగల దేవతలు మధ్యన తక్కిన అన్నివస్తువులకును
వేర్ ముతలాయ్ విత్తాయ్ । ప్పరన్దు తని నిన్ఱ ।
సహకారి నిమిత్త ఉపాదానకారణుడై వ్యాపించి పేరుగ నున్న
కార్ ముకిల్ పోల్ వణ్ణన్ । ఎన్ కణ్ణనై నాన్ కణ్డేనే ॥
వర్షుక మేఘముపోలు వర్ణుడు నా కృష్ణుని నేను సేవించితిని

*11. కణ్ తలజ్గళ్ శెయ్య । కరుమేని అమ్మానై ।
కన్నులు ఎఱ్ఱని, నల్లని మేని స్వామిని
వణ్డు అలమ్బుమ్ శోలై । వఴుతివళనాడన్ ।
తుమ్మెదలు చరించు తోటల తిరునగరి నిర్వాహకులు
పణ్ తలైయిల్ శొన్న తమిఴ్ । ఆయిరత్తు ఇప్పత్తుమ్ వల్లార్ ।
గానమందు చెప్పిన ద్రవిడము వేయిలో ఈ పదియు చదువువారు
విణ్ తలైయిల్ వీత్తిరున్దు ఆళ్వర్ । ఎమ్మా వీడే ॥
మోక్షమునందు వేంచేసియుండి అనుభవింతురు అన్నిటగొప్పదగు స్థానము.

ఆళ్వార్ తిరువడిగళే శరణమ్.

* * * * *











# MUKTHAPURUSHUDU, PARAMATHMA


























**ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR**












# THIRUVAIMOZHI 2-8 ANAIVADU

అణైవదు పదికంలో
అవతారిక:ఈ తి.మొ.లో పరమాత్మ యొక్క మోక్షప్రదత్వాన్ని, ఈశ్వరత్వాన్ని అనుభవిస్తూ, "ఓ చేతనులారా! మీరు కూడా ఈ సంసారదుఃఖమును వదలి మోక్షం పొందండి", అని సంసారులకు ఉపదేశిస్తున్నారు ఆళ్వార్లు.

# 2-8-2

తి.మొ.(2-8-12) పాశురంలో "ఈదలేని ఈసంసారసాగరాన్ని, దుఃఖ కారణమైన జననాది షడ్భావ వికారాలను పోగొట్టి మోక్షాన్ని ఇవ్వగలిగేది.. ఆనాడు పుష్పములతో చల్లని నీటితో ఉన్న సరస్సునందలి గజేంద్రాళ్వాన్ యొక్క దుఃఖాన్ని పోగొట్టిన, మనోహరమైన చల్లని తులసిమాలాలంకృతుడైన నా అద్వితీయ శ్రియఃపతి యొక్క సంబంధమే", అంటూ సర్వేశ్వరుని సంబంధమే మోక్షప్రదత్వము తెలియచేస్తున్నారు శ్రీమత్ శఠకోపమునులు.








LEELA VIBHUTHI triguna divya vyatirikta (sattva, rajas and tamas) SAMSARA MANDALAM / ANDA

తి.మొ.(2-8-1) పాశురంలో "ఆదిశేషుడిని పర్యంకంగా చేసుకుని లక్ష్మీతాయార్లతో కూడి ఉన్న ఆ శ్రియఃపతియే బ్రహ్మారుద్రులకు కూడా కారణభూతుడు, సమస్త వస్తువులకు సజాతీయుడు, మోక్షప్రదాత... ఆ స్వామియే సంసారసాగరాన్ని ఈదువారికి తెప్పయై ఉండువాడు" అంటూ ఆ స్వామినే ఆశ్రయించమని సంసారులకు ఉపదేశం చేస్తున్నారు.









## అష్టాక్షరి మంత్రం



**MUKTHAPURUSHUDU, PARAMATHMA**




**ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR**







**SESHA SAIYA**

**GAJENDRA MOKSHAM**

మదిలో దైవాన్ని నిలుపుకో
నీ జీవన నౌకను అయనే నడుపుతాడు జీవితాంతం







# AVATHARIKA, PASURAM 1,2











**PADMAJA AMMA GARIKI DASOHAM**



**ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR**



MATSYA AVATAR
HAYAGREEVA
KRISHNA, RAMA
KURMA AVATAR

**BRAHMA, RUDRULUKU SRIMANNAARAYANAUDU ANTHARYAMAI**







**SRIYAHPATI, MADHAVUDU**



# CYCLE OF BIRTH N DEATH



Daily Excelsior
Cycle of birth and death
Visi




## 84 lakh species

# SRIMANNAARAYANA




YouTube
The 14 Lokas of Hinduism -
Visit



Visit
The 3-layered planetary systems and the 14 worlds



# LOKAS







**PASURAM 3,4,5**

## THIRUVAIMOZHI 2-8 ANAIVADU






అణైవదు పదికంలో
తి.మొ.(2-8-3) పాశురంలో
"తనను సృజించిన తిరునాభితో
సహా సర్వేశ్వరుని శరీరమునందు
అమరియుండి.. సృష్టి చేసే
బ్రహ్మకు అంతర్యామిగా అయి,
సంహారం చేసే రుద్రునకు
అంతర్యామిగా అయి,
వక్షస్థలమున శ్రీదేవిని కలవాడై,
తనకు తగిన లీలలు చేసే ఆ
సర్వేశ్వరుని దివ్య చేష్టితములు
అంతటను ప్రసిద్ధములై ఉన్నవి"
అంటూ తెలియచేస్తున్నారు.

తి.మొ.(2-8-4) పాశురంలో
"అంతం లేని ఆనందానికి
నిలయమైన అద్వితీయ
పరమపదంలో ప్రవేశించాలనుకునే
వారలారా! శబ్దాది పంచ
విషయాలను గ్రహించే చక్షురాది
పంచేద్రియాలకు లొంగకుండా,
ప్రారంభంలోనే ఫలము వలె
భోగ్యభూతంగా ఉండే...
తల్లడిల్లి, నశించేలా అసురులను
సంహరించే... ఆ పరమాత్మ
యొక్క కళ్యాణగుణములందు
ఎల్లప్పుడూ అవగాహించండి"
అంటూ ఉపదేశం చేస్తున్నారు.





తి.మొ.(2-8-5) పాశురంలో
"ఎడతెగని దుఃఖములు
కల జననాది షడ్వికారాలు
అన్నింటికినీ.. నాశనము లేని
అద్వితీయ కారణభూతుడయి,
ముల్లోకాలకు రక్షకుడయి,
హయగ్రీవ, కూర్మ, మత్స్య,
మనుష్యాది అవతారాలను
ఎత్తిన దేవాదిదేవుడు నా యొక్క
పరిశుద్ధుడైన సర్వేశ్వరుడు"
అంటూ వివరిస్తున్నారు శ్రీమత్
శఠకోపమునులు.



HAYAGREEVA

MATSYA AVATAR





RAKSHAKUDU SRIMANNAARAYANA


KRISHNA, RAMA

KURMA AVATAR









SESHA SAIYA

CYCLE OF BIRTH N DEATH










84 lakh species

BRAHMA, RUDRULUKU SRIMANNAARAYANAUDU ANTHARYAMAI





SRIYAHPATI, MADHAVUDU




LOKAS

SRIMANNAARAYANA






PADMAJA AMMA GARIKI DASOHAM

ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR




PARAMAPADAM
THIRUMALA
KSHEERABDHI
THIRUKOLAMULU
RAMA








# THIRUVAIMOZHI 2-8 ANAIVADU

## PASURAM 6,7

అణైవదు పదికంలో
తి.మొ.(2-8-6) పాశురంలో
"పావనుడైన శ్రీకృష్ణుని యొక్క
లోకాలను కొలచిన సుందరమైన
శ్రీపాదములపైన సమర్పించిన
అందమైన తులసిమాల
రుద్రుని శిరస్సునందు
చూచిన అర్జునుడు..
శ్రీకృష్ణుడే పరతత్త్వమని
నిశ్చయించెను, అటువంటి
తులసిమాలాలంకృతుడైన ఆ
శ్రియఃపతి  యొక్క మహిమ ఏ
ఒకరి చేత చెప్పతరమా?" అంటూ
తెలియచేస్తున్నారు.


తి.మొ.(2-8-7) పాశురంలో
"క్షీరాబ్ధియందు పవళించి,
పరమపదమునందు
కూర్చుని, వేంకటాద్రినందు
నిల్చుని, త్రివిక్రమావతారంలో
ముల్లోకాలను కొలచి,
ఆదివరాహమై అండభిత్తిలో
కూరుకున్న భూమిని విడదీసి,
ప్రళయకాలంలో సమస్తలోకాలను
తన కుక్షిలో నిక్షిప్తం చేసి,
అనంతరం బయల్పరిచి,
విశాలమైన తన భుజములతో
భూమిపిరాట్టిని ఆలింగనం
చేసుకున్న ఆ సర్వేశ్వరుడు
చేసిన వ్యామోహాన్ని ఎవరు
తెలుసుకొనెదరు?" అంటూ
పరమాత్మ ఇష్టానుసారంగానే
ఈ జగత్తంతా నిలచి ఉంది
అని వివరిస్తున్నారు  శ్రీమత్
శఠకోపమునులు.

VAMANA, TRIVIKRAM AVATAR





ARAHA AVATAR



VATAPATRASAI




PARAMAPADAM



THIRUMALA



KSHEERABDHI



THIRUKOLAMULU







RAMA






SIVA, ARJUNA









THAZHUVUM




PADMAJA AMMA
GARIKI DASOHAM

ADIYEN NAMBURU
SIRISHA RAMANUJA DASI
GUNTUR










**THIRUVAIMOZHI 2-8 ANAIVADU**



అణైవదు పదికంలో
తి.మొ.(2-8-8) పాశురంలో
"నా స్వామి అయిన శ్రీకృష్ణుని
తెలుసుకొనదగిన వారెవరు?
తెలుసుకొను విధానమెట్టిది?
స్వామి ఆహారం గురించి
చెప్పాలంటే సమస్తలోకాలూ
ఒక ముద్దకు చాలదు.
శ్రేష్ఠమైన పరమపదమందున్న
జీవాత్మలందు, తక్కిన సమస్త
చిదచిద్వస్తువుల యందు,
ఏ ప్రదేశాన్నీ విడువకుండా,
అంతటను వ్యాపించి
ఉన్నాడు" అంటూ పరమాత్మ
అపరిచ్ఛిన్నమైన వ్యాపకత్వాన్ని,
వైభవాన్ని తెలియచేస్తున్నారు.

**PASURAM 8 ,9**

తి.మొ.(2-8-9) పాశురంలో
"సర్వేశ్వరుడు అంతటా
వ్యాపించి ఉన్నాడని చెప్పిన
కుమారుడైన ప్రహ్లాదాళ్వాన్ని
కోపించి, ఇక్కడ లేడని ఒక
స్తంభాన్ని కొట్టగా,.. ఆ క్షణమే, ఆ
స్తంభాన్నుండి ఆ హిరణ్యకశిపుడు
నశించునటుల అవతరించిన
నా నరసింహుని వైభవం
విచారించిన ఎంతాశ్చర్యము?"
అంటూ స్వామి మహిమను
అంగీకరింపనివారు పొందే
అవస్థను తెలియచేస్తున్నారు.






**KANNAN**

**ERANIYAN, ENSINGAPIRAAN ( NARSIMHA)**










**PADMAJA AMMA GARIKI DASOHAM**



**ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR**



Hindu Blog
Alwarthirunagari Temple in
Visit




# THIRUVAIMOZHI 2-8 ANAIVADU

తి.మొ.(2-8-10) పాశురంలో "మహిమాన్వితమైన మోక్షము, స్వర్గము, నరకము, ఆర్ద్రత కల దేవతలు, తక్కిన సమస్త వస్తువులకు సహకారి-నిమిత్త-ఉపాదాన కారణుడై, అంతటా వ్యాపించి విలక్షణుడై ఉన్న ఆ నీలమేఘశ్యాముని, నా కృష్ణయ్యని నేను దర్శించాను" అంటూ ఆనందిస్తున్నారు ఆళ్వార్లు.

తి.మొ.(2-8-11) పాశురంలో "విశాలమైన తిరునేత్రములు, అందమైన నీలితిరుమేని కల స్వామిని గురించి తుమ్మెదలు సంచరించే తోటలు కల ఆళ్వార్ తిరునగరిలో వేంచేసిన స్వామి నమ్మాళ్వార్లు శ్రేష్ఠమైన గానరూపంగా అనుగ్రహించిన ద్రవిడరూపమైన తి.మొ. వేయి పాశురాలలో ఈ పది పాశురములు అనుసంధించిన వారు గొప్పదైన పరమపదమును పొంది మోక్షానందాన్ని అనుభవించెదరు" అంటూ ఫలశృతిని కృప చేస్తున్నారు



Anudinam.org
Narakam - Anudinam.org
Visit

SWARGAM, NARAKAM



Nirbhayam.com
swargam
Visit






Urchavar: Namperumal @ Sri Aranganathar temple-...



PASURAM 10, 11

KANNAN, AMMANAI






SAMBANDHIKULU



PARAMPADAM






PADMAJA AMMA GARIKI DASOHAM

ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR



కర్మ నాశనం మోక్షము జ్ఞానము



**ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR**

# 2-9 ఎమ్మోవీడు

# BOMMALA NALAIRAM




**ADIYEN NAMBURU**
**SIRISHA RAMANUJA DASI**
**GUNTUR**

## 2వ పత్తు - 9. ఎమ్మామీడు

**అవ:—** **ఈ తిరువాయ్మొళిలో** సర్వేశ్వరుడు తనకు మోక్షమీయవలయునని తలంచిన తలంపును జూచి, ఓ స్వామీ! "నాకు" నీవు మోక్షము నిచ్చినయెడల యది నాకు మమకారమును గలుగజేయును.

అది నాకు ఉపాదేయముగాదు. నేనెచ్చటనున్నను నీకు పరతంత్రుడుగనే యుండవలయును, నన్ను అనుగ్రహింపుమని తన ప్రాప్యమును విష్కర్షించుచున్నారు.

•1. ఎమ్మావీట్టు। త్తిఱముమ్ శెప్పమ్।నిన్ శెమ్మాపాదపఱ్పు। త్తలై శేర్తుఒల్లై।
ఎంత గొప్ప మోక్ష విధమును చెప్పను నీ ఎఱ్ఱనిగొప్పపాదపద్మములుతలపై చేర్చుము శీఘ్రము
కైమ్మా తున్బమ్। కడిన్ద పిరానే। అమ్మా అడియేన్। వేణ్డువతు ఈతే॥
గజేంద్రుని దుఃఖమును పోగొట్టిన ఉపకారకా స్వామీ దాసుడు కోరునది ఇదియే

2. ఈతే యాన్ ఉన్నై।క్కొళ్వతెఞ్ఞాన్ఱుమ్।ఎన్ మైతోయ్ శోతి।మణివణ్ణ ఎన్దాయ్।
ఇదియే నేను నిన్ను గ్రహించుట ఏకాలమందును నా కాటుకవంటి కాంతి, మణివర్ణపు నాస్వామీ
ఎయ్ తా నిన్ కఴల్। యాన్ ఎయ్ త। ఞానక్కైతా। కాలక్కఴివు శెయ్యేలే॥
పొందరాని నీ పాదముల నే పొందుటకు జ్ఞానమనుచేయినిమ్ము కాలవిలంబనము చేయకుము.

3. శెయ్యేల్ తీవినై ఎన్ఱు। అరుళ్ శెయ్యుమ్। ఎన్ కైయార్ శక్కర। క్కణ్ణపిరానే।
చేయకు దుష్కర్మలు అవి కృపజేయు నాయందు,చేతగల చక్రపు కృష్ణా
ఐయార్।కణ్డమ్ అడైక్కిలుమ్।నిన్ కఴల్ ఎయ్యాతు ఏత్త।అరుళ్ శెయ్ ఎనక్కే॥
శ్లేష్మపూర్తి కంఠము నొక్కినను నీ పాదముల శ్రమలేక స్తుతింప కృపజేయుము నాకే

4. ఎనక్కే ఆళ్ శెయ్। ఎక్కాలత్తుమ్ ఎన్ఱు। ఎన్ మనక్కే వన్దు। ఇడైవీడిన్ఱి మన్ని।
నాకే సేవచేయుము ఎల్లప్పుడునని నా మనసుకేవచ్చి విచ్ఛిత్తిలేక వసించి
తనక్కేయాక।ఎనైక్కొళ్ళుమ్ ఈతే। ఎనక్కే కణ్ణనై।యాన్ కొళ్ శిఱప్పే॥
తనకేయగునట్లు నన్ను స్వీకరించిన యిదియే నాకే కృష్ణుని నేను గ్రహించు ప్రయోజనము

5. శిఱప్పిల్ వీడు।శువర్క్క నరకమ్। ఇఱప్పిల్ ఎయ్ తుక। ఎయ్ తఒఴిక।యానుమ్
మహిమగల మోక్షము స్వర్గము నరకము మరణమున పొందినను పొందకున్నను నేను
పిఱప్పు ఇల్।పల్ పిఱవి ప్పెరుమానై। మఱప్పు ఒన్ఱు ఇన్ఱి।ఎన్ఱుమ్ మకిఴ్వేనే॥
జన్మలేకున్నను అనేక అవతారములసర్వేశ్వరుని మరపు ఒకటియులేక ఎప్పుడును సంతసింతును

6. మకిఴ్ కొళ్ తెయ్ వమ్।ఉలోకమ్ అలోకం।మకిఴ్ కొళ్ శోతి।మలర్న్ద అమ్మానే।
సుఖముగల దేవతలు అచేతనములు చేతనులు సంతసించు సూర్యచంద్రుల సృజించిన స్వామీ
మకిఴ్ కొళ్ శిన్దై।శొల్ శెయ్ కైకొణ్డు।ఎన్ఱుమ్ మకిఴ్ వుత్తు।ఉన్నై వణఙ్గవారాయే॥
ప్రీతిగల తలపును మాటల చేష్టలను చేసి ఎప్పుడును సంతసించి నిన్ను సేవింప రమ్ము

7\. వారాయ్। ఉన్ తిరుప్పాతమలర్‌క్కీழ్। పేరాతేయాన్ వన్దు। అడైయుమ్బడి
రమ్మ నీ శ్రీపాద పద్మముల క్రింద విడువక నేను వచ్చి ఆశ్రయించునట్లు
తారాతాయ్।ఉన్నై యెన్నుళ్ వైప్పిల్।ఎన్ఱుం ఆరాతాయ్।ఎనక్కెన్ఱుం।ఎక్కాలే॥
యీయకుంటివి నిన్ను నాయందుంచినచో ఎప్పుడును తృప్తిపీయవు నాకు ఎట్లును ఏకాలమునను

8\. ఎక్కాలత్తుఎన్దైయాయ్।ఎన్నుళ్ మన్నిల్,మత్తెక్కాలత్తిలుం।యాతొన్ఱుం వేణ్డేన్।
ఎల్లప్పుడు నాస్వామియై నాలో నున్నచో మఱొకటి ఏకాలమునను ఏయొక్కటియు కోరను
మిక్కార్। వేతవిమలర్ విఴుజ్గుమ్। ఎన్ అక్కారక్కనియే। ఉన్నైయానే॥
అధికులు వైదిక పరిశుద్ధులు అనుభవించు నా బెల్లపు పండా! నిన్ను నేను.

9\. యానే యెన్నై। అఱియకిలాతే। యానే యెన్ఱనతే। ఎన్ఱు ఇరున్దేన్।
నేను నన్ను తెల్పికొనక నేనే నాదే అని యుంటిని
యానే నీ। యెన్నుడై మైయుమ్ నీయే। వానేయేత్తుమే। ఎమ్ వానవర్ ఏఱే॥
నేను నీవాడనే నా సొత్తును నీదే నిత్యులచేస్తుతింపబడు మా నిత్యసూరి ప్రభూ.

•10 ఏఱేల్ ఏఴుమ్ వెన్ఱు। ఏర్‌కొళ్ ఇలజ్గైయై। నీఱేశెయ్‌త। నెడుమ్ శుడర్ శోతి।
ఎద్దులు ఏడిటిని జయించి అందనుగు లంకను బూడిదగచేసిన మిక్కలి వెలుగు కాంతీ!
తేఱేల్ ఎన్నై। ఉన్ పొన్నడి శేర్‌త్తుఒల్లై। వేఱేపోక। ఎఞ్ఞాన్ఱుమ్ విడలే॥
నమ్మకుము నన్ను, నీ సుందరపాదముల చేర్చిత్వరగ, వేరగునట్లు ఎప్పుడును విడువకు.

•11\. విడలిల్ శక్కరత్తు।అణ్ణలై।మేవల్ విడలిల్ వణ్ కురుకూర్।శడకోపన్ శొల్।
ఏడువని చక్రముగల స్వామిని పొంది విడువక ఉదారులు కురుకాపురి శఠకోపులు చెప్పిన
కెడలిల్ ఆయిరత్తుళ్। ఇవైపత్తుమ్। కెడలిల్ వీడుశెయ్యుమ్। కిళర్‌వార్కే॥
చెరుపులేని వేయిలో ఇవి పదియు దోషములేని మోక్షమునుఇచ్చును ఆనందించువారికి

ఆళ్వార్ తిరువడిగళే శరణమ్

* * * * *



Divyadesam.com Visit
Swamy Nammazhwar, Maran, Nammazhvar,...




AVATHARIKA, PASURAM 1

# THIRUVAIMOZHI 2-9 EMMAVEEDU

ఎమ్మావీడు పదికంలో అవతారిక: ఈ తి.మొ.లో సర్వేశ్వరుడు తనకు మోక్షమివ్వాలని చూడగా, "ఓ స్వామీ! పరమపదమైనా, ఆత్మప్రాప్తియైనా, సంసారమే అయినా, నరకానుభవమే అయినా ఏదయినా నిర్బధంలేదు, నీ ఆనందము కొరకు నాచే అనుభవింపచేయి, అదే నాకు కావలసినది" అంటూ ప్రాప్య నిష్కర్ష చేస్తూ పారతంత్ర్య కైంకర్యమే ఆత్మకు స్వరూపం అని అనుగ్రహిస్తున్నారు ఆళ్వార్లు.

తి.మొ.(2-9-1) పాశురంలో "గజేంద్రాళ్వాన్ దుఃఖాన్ని పోగొట్టిన ఉపకారకుడైన ఓ స్వామీ! పరమోత్కృష్టమైన పరమపదమునందు కోరిక లేదు, నీ ఎఱ్ఱని తిరుపాదకమలములు దాసుని శిరస్సుపై చేర్చుము" అంటూ ప్రార్ధన చేస్తున్నారు శ్రీమత్ శఠకోపమునులు.



PIRAAN

GAJENDRA MOKSHAM



PARAMPADAM



Wikipedia Visit
Bharata (Ramayana) -



AstroVed
Lakshman God ,Lord Lakshman,Bhagwan...



PADHA PADMAALU

PANCHASAMSKARALU




ADIYEN

Pinterest Visit
Adiyen" ... Ramanuja dasan .......... ......... The bounden...



PBase.com Visit
SWAMI.EMBAR - 02.jpg
photo - rAmAnuja dAsarga...




ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR

PADMAJA AMMA GARIKI DASOHAM








# THIRUVAIMOZHI 2-9 EMMAVEEDU

తి.మొ.(2-9-3) పాశురంలో "శ్రీహస్తమునందు అమరియున్న సుదర్శనాన్ని కల ఓ శ్రీకృష్ణ పరమాత్మా! క్రూరపాపములు చేయకుము అని కృప చూపు, కఫము నిండిన కంఠము నిరోధించిననూ నీ శ్రీపాదములను శ్రమలేకుండా స్తుతించే విధంగా నన్నే అనుగ్రహించుము" అని ప్రార్థన చేస్తున్నారు శ్రీమత్ శఠకోపమునులు.




Divyadesam.com Visit
Swamy Nammazhwar, Maran, Nammazhvar,...

ఎమ్మావీడు పదికంలో తి.మొ.(2-9-2) పాశురంలో "కాటుక వంటి నల్లదనము నిండిన కాంతి గల నీలమణివర్ణుడైన నా స్వామీ! నేను నిన్ను ప్రార్థించి ఏ కాలమందైనా పొందునది ఇదియే, పొందుటకు అశక్యమైన నీ పాదపద్మములను నేను పొందునట్లు నీ ఇూన హస్తమును అందించి, ఆలస్యం లేకుండా అనుగ్రహింపుము" అంటూ ప్రార్థిస్తున్నారు ఆళ్వార్లు.



ndpng Visit
rishna Sudarshan Chakra






Sri Mudaliandan Swami Thirumaligai Visit
Sri Mudaliandan Swami Thirumaligai

SAKKARA KANNAPIRAANE





Pinterest Visit
Swami Mudaliandan Thirumaligai | Bal krishna,...





Telugu Bhaarath - తెలుగు భారత్ Visit
నరకలోకంలో శిక్షలు - Narakam lo Shikshalu

PASURAM 2,3



Hindu Blog Visit
Nachiketa Story – The Young Boy in Katha Upanishad W...



Ask Romapada Swami Visit
Digest 00068A: Remembering Lord Krishn...

PADMAJA AMMA GARIKI DASOHAM



MANIVANNA ENDAI

ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR





Wikipedia
Devayani - Wikipedia
Visit






Amar Chitra Katha
Kacha and Devayani | Amar
Visit




Wikipedia
Kacha (sage) - Wikipedia
Visit




Pinterest
How did Shukracharya become the Guru of...
Visit






## THIRUVAIMOZHI 2-9 EMMAVEDU




KANNA PIRAAN




ఎమ్మావీడు పదికంలో
తి.మొ.(2-9-4) పాశురంలో
"ఎల్లప్పుడును నాకే దాస్యము
చేయుము' అంటూ నా
మనస్సున చేరి విచ్ఛిత్తి లేకుండా,
తన(కైంకర్యం) కొరకు అని ఆ
స్వామి నన్ను స్వీకరించడమే,
నాకు స్వామియైన శ్రీకృష్ణ
పరమాత్మ నుండి నేను
పొందాలనుకుంటున్న
ప్రయోజనము" అంటూ
అనుగ్రహిస్తున్నారు ఆళ్వార్లు.

తి.మొ.(2-9-5) పాశురంలో
"మరణానంతరం మరుజన్మ
అనేది లేకుండా ఉండే గొప్ప
అతిశయం కల మోక్షము,
స్వర్గము, నరకము ఇలా
ఏది నేను పొందినా,
పొందకపోయినా,....
జన్మించుటకు కారణమేమీ
లేకపోయినా ఇచ్ఛామాత్రంగా
అనేక అవతారాలు దాల్చిన ఆ
సర్వేశ్వరుని నేను ఏ ఒక్కనాడూ
మరుపు అనేది లేకుండా
ఎల్లపుడూ అనుభవించునటుల
తనను కటాక్షించమని"
ప్రార్థన చేస్తున్నారు శ్రీమత్
శఠకోపమునులు.





DEVAYAANI, YAYATI, SUKRACHARYA, KACHA


PASURAM 4,5





Atma and Paramatma ac...




SWARGAM, NARAKAM



ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR

PADMAJA AMMA GARIKI DASOHAM










**THIRUVAIMOZHI 2-9 EMMAVEDU**

**PASURAM 6**

ఎమ్మావీడు పదికంలో
తి.మొ.(2-9-6) పాశురంలో
"మనుష్యుల కంటే అధిక
ఆనందం కల దేవతలు,
సకల చేతనాచేతనములు,
సూర్యచంద్రులను సృజించిన
ఓ స్వామీ! ప్రీతితో నిండిన
మనోవాక్కాయములచే
ఎల్లప్పుడూ ఆనందంగా
నిన్ను ఆశ్రయించే విధంగా
వేంచేయుము" అంటూ
పరమాత్మను ప్రార్ధిస్తున్నారు
ఆళ్వార్లు.











**AMMANE**



**SURYA CHANDRULU**







**GNANA JANMADINA SHUBHAKANKSHALU. PADMAJA AMMA GARI SERTHIKI**



**ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR**






**THIRUVAIMOZHI 2-9 EMMAVEEDU**

**PASURAM 7,8**

తి.మొ.(2-9-7) పాశురంలో "ఓ శ్రియఃపతీ! నీవు ఎల్లప్పుడూ తృప్తి తీరని విధంగా, నా మనసులో వేంచేసి ఉన్ననూ... నీ శ్రీ పాదపద్మములను ఎన్నడూ వీడక నేను ఆశ్రయించే విధంగా ఎదురుగా(ప్రత్యక్షంగా) వచ్చి వేంచేయుము" అంటూ విన్నవిస్తున్నారు.


తి.మొ.(2-9-8) పాశురంలో "గొప్పవారై, వేదములచే ప్రశంసింపబడిన పరిశుద్ధులైన నిత్యసూరులచే అనుభవింపబడే ఓ మధురఫలమా(అక్కారక్కని)! సర్వకాలముల యందు నాకు స్వామివై, నా హృదయంలో నిత్యవాసం చేసిన యెడల, నిన్ను ఏకాలమందైననూ వేరేమీయు కోరను" అంటూ ప్రార్థన చేస్తున్నారు శ్రీమత్ శఠకోపమునులు.




Anudinam.org
Srirangam Periya Thirunal
Visit



Anudinam.org
Srirangam Periya Thirunal Utsavam to begin from 25t...
Visit








Hindu Scriptures
Alavandar | Gurus
Visit



**AKKARAKHANIY AE( BELLAMU)**




**SRI PADHALU**

**జ్ఞాన జన్మదిన శుభాకాంక్షలు**

**SERTHIKI DASOHAM ANDI**







**ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR**







THIRUVAIMOZHI
2-9 EMMAVEDU

PASURAM 9, 10, 11

ఎమ్మావీడు పదికంలో
తి.మొ.(2-9-9) పాశురంలో
"నిత్యసూరి సంసేవ్యుడైన
ఓ నిత్యసూరి నిర్వాహకా!
నేను నీకు పరతంత్రుడను,
నాది అనేదంతా నీదే... అనే
నా స్వరూపం తెలుసుకోలేక,
ఈ శరీరమే నేను అని, ఈ
ఆత్మ నాది అని ఇన్నాళ్ళు
అహంకార-మమకారాలతో
స్వతంత్రుడనై ఉండిపోయాను"
అంటూ దుఃఖిస్తున్నారు ఆళ్వార్లు.

తి.మొ.(2-9-10) పాశురంలో
"రామకృష్ణాది అవతారాలలో సప్త
వృషభ భంజన, లంకా నాశనము
చేసిన తేజోమయ దివ్య మఙ్గళ
తిరుమేని కల ఓ స్వామీ!
నన్ను నేను రక్షించుకోగలననే
విశ్వాసముతో నన్ను వదిలి పెట్టక,
ఏకాలమందును నిన్ను విడువని
విధంగా, నీవే నన్ను నీ దివ్యశ్రీపాద
సన్నిధికి త్వరగా చేర్చుకో" అంటూ
ప్రార్థిస్తున్నారు.


తి.మొ.(2-9-11) పాశురంలో
"చక్రధరుడైన స్వామిని దృఢంగా
విడువక ఆశ్రయించిన సుందర
కురుకాపురిలో వేంచేసిన పరమ
ఉదారులైన స్వామి నమ్మాళ్వార్లు
అనుగ్రహించిన తి.మొ.దివ్య
ప్రబంధంలోని వేయి పాశురాలలో
ఈ పది పాశురాలు ఎవరైతే
శ్రద్ధతో, ఆదరంతో, ప్రీతితో
సేవిస్తారో, వారు నేను-నాది అనే
దోషస్పర్శ లేని పరమపదమును
పొందుదురు" అంటూ ఫలశృతిని
కృప చేస్తున్నారు శ్రీమత్
శఠకోపమునులు.




CHAKRADHARI








SAPTHA VRUSHABHA BANJANA











PARAMPADAM

PADMAJA
AMMA
GARIKI
DASOHAM



ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR


కర్మ నాశనం మోక్షము జ్ఞానము




ADIYEN NAMBURU
SIRISHA RAMANUJA DASI
GUNTUR

# 2-10 కీళరోళి

# BOMMALA NALAIRAM





ASMAD GURUBHYO NAMAHA

SRIMATHE RAMANUJAYA NAMAHA










**2-10 KILAROLI**

PADMAJA AMMA
GARIKI
DASOHAM



**ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR**





dhivya prabandham - Koyil.org

thiruvAimozhi – 2.10 – kiLaroLi –

Visit

## 2 వ పత్తు - 10. కిళరొళి

అవ:— ఈ తిరువాయ్‌మొఴిలో, ఈ శరీరావసానమువఱకుగూడ సహింపక యిప్పుడే కైంకర్యము జేయవలయు ననెడి ఆళ్వార్ల కోరికను నెరవేర్చుటకై సర్వేశ్వరుడు వచ్చి తిరుమాలిరుఞ్జోలై యనెడి దివ్యదేశ మందు వేంచేసియుండగా నచ్చట నాశ్రియఃపతి పరత్వమును అనుభవించుచున్నారు.

*1. కిళర్ ఒళి ఇళమై। కెడువతన్ మున్నం। వళరొళిమాయోన్। మరువియకోయిల్।
వర్ధిల్లుకాంతియౌవనము చెడుటకు ముందే వెలుగుకాంతి ఆశ్చర్యుడు అమరిన స్థానము
వళర్ ఇళమ్పొழిల్ శూழ்। మాలిరుఞ్జోలై। తళర్వు ఇలరాకిల్। శార్వతుశతిరే॥
పెరుగు లేత తోటలు చుట్టిన తిరుమాలిరుంశోలై అనర్థము లేనివారై చేరుటయేచాతుర్యము

2. శతిర్ ఇళమడవార్। తాழ்ச్చియై మతియాతు।
చతురలు లేత స్త్రీల నీచతను తలచక
అతిర్ కురల్ శఙ్గత్తు। అழకర్తఙ్గోయిల్।
అదిరెడి శబ్దముగల శంఖపు సుందరుని నివాసము
మతి తవழ் కుడుమి। మాలిరుంజోలై। పతిఅతు యేత్తి। ఎழువతు పయనే॥
చంద్రుడు ప్రాకు శిఖరపు మాలిరుంశోలై దివ్యదేశమది స్తుతించి ఉజ్జీవించుటప్రయోజనము.

3. పయనల్ల శెయ్తు। పయనిల్లైనెఞ్జే। పుయల్ మழైవణ్ణర్। పురిన్దుఉఱైకోయిల్।
పనికిరానివి చేసి ఫలములేదు మనసా వర్షించు మేఘవర్ణుడు ఆత్మదానమిచ్చివసించుస్థానము
మయల్మికుపొழిల్ శూழ்। మాలిరుఞ్జోలై। అయన్మలై అడైవతు। అతుకరుమమే॥
భ్రమింపించుమిక్కిలితోటలుచుట్టిన మాలిరుంజోలై ప్రక్క కొండను పొందుటయేఅది చేయదగినది.

4. కరుమ వన్పాశమ్। కழిత్తు ఉழన్దు ఉయ్యవే।
కర్మలను క్రూర బంధము పోగొట్టి సేవచేసి ఉజ్జీవించుటయే,
పెరుమలై యెడుత్తాన్। పీడు ఉఱై కోయిల్।
పెద్ద కొండ యెత్తినవాడు మహిమతో ఉన్న స్థానము,
వరుమழైతవழுమ్। మాల్ ఇరుమ్శోలై। తిరుమలై యతువే। అడైవతుతిఱమే॥
వచ్చుమేఘములుసంచరించు స్వామి యుండు తోటగు తిరుమలనే ఆశ్రయించుట తగినది

5. తిఱముడై వలత్తాల్। తీ వినై పెరుక్కాతు।
సమూహ బలముచే క్రూరపాపముల పెంచక
అఱమ్ ముయల్ ఆழி। ప్పడైయవన్ కోయిల్।
ధర్మమున యత్నించు చక్రము ఆయుధమగువాని నివాసము
మఱువిల్ వణ్ శునై శూழ்। మాలిరుఞ్జోలై। పుఱమలై శార। ప్పోవతుకిఱియే
దోషములేని మంచి కొలయేళ్ళుచుట్టిన తిరుమాలిరుంశోలై దగ్గరకొండను చేర పోవుట ఉపాయము

6. కిఱిఎననినైమిన్। కీఴ్మైశెయ్యాతే। ఉఱిఅమర్ వెణ్ణెయ్। ఉణ్డవన్ కోయిల్।
ఉపాయమని తలచుడు నీచవృత్తి చేయక ఉట్టిన అమరిన వెన్నను తినినవాని నివాసము
మఱి యొడుపిణై శేర్। మాలిరుఞ్జోలై। నెఱి పడ అతువే। నినైవతునలమే॥
పిల్లతోగూడ జింకలు చేరిన తిరుమాలిరుంశోలై మార్గమున నిల్చుట అదియే తలచుట పురుషార్థము

7. నలమ్ఎననినైమిన్।నరకుఅఴున్దాతే। నిలమునమ్ఇడన్దాన్।నీడుఱై కోయిల్।
ప్రయోజనమని తలచుడు నరకమున మునుగక భూమినిమునుపు విడదీసినవాని నిత్యవాస స్థానము
మలమఱుమతిశేర్।మాలిరుఞ్జోలై। పలముఱైయెయ్‌తి। మరువుతల్ వలమే॥
మచ్చలేనిచంద్రుడుచేరిన తిరుమాలిరుంశోలై యోగ్యవిధమునపొంది అమరుటయే శ్రేష్ఠము.

8. వలమ్ శెయ్‌తు వైకల్। వలమ్ కఴియాతే।
బలము కల్గించి నిత్యము ఆ బలము పోగొట్టక
వలమ్‌శెయ్యుమ్। ఆయ మాయవన్ కోయిల్।
అనుకూలమొనర్చు గొల్లడగు ఆశ్చర్యుని స్థానము
వలంశెయ్యుంవానోర్।మాలిరుఞ్జోలై।వలంశెయ్‌తునాళుం।మరువుతల్ వఴక్కే॥
ప్రదక్షిణించు నిత్యులు తిరుమాలిరుంశోలను ప్రదక్షిణించి నిత్యము పొందుటయే న్యాయము.

9. వఴక్కెన నినైమిన్। వల్ వినై మూఴ్కాతు।
న్యాయమని తలచుడు క్రూరపాపముల మునుగక
అఴక్కొడి అట్టాన్। అమర్ పెరుమ్‌కోయిల్।
పిశాచ స్త్రీని చంపినవాడు అమరిన గొప్ప స్థానము
మఴక్కళిత్తినమ్‌శేర్। మాలిరుఞ్జోలై। తొఴక్కరుతువతే। తుణివతుశూతే॥
పిల్లఏనుగుగుంపులుచేరిన తిరుమాలిరుంశోలై ఆశ్రయింప తలచుటకు నిశ్చయమే విజయహేతువు

*10. శూతెన్ఱుకళవుం।శూతుంశెయ్యాతే। వేతమున్ విరిత్తాన్।విరుమ్బియకోయిల్।
ఉపాయమని చౌర్యము జూదమును చేయక వేదముమునుపు చెప్పినవాడు ఆదరించు స్థానము
మాతు ఉఱు మయిల్ శేర్। మాలిరుఞ్జోలై।
స్త్రీతో కూడిన నెమళ్ళు చేరిన తిరుమాలిరుంశోలై
పోతు అవిఴ్ మలైయే। పుకువతు పొరుళే॥
పూలు విచ్చిన కొండయే ప్రవేశింప పురుషార్థము

*11. పొరుళ్ఎన్ఱు ఇవ్వులకమ్। పడైత్తవన్ పుకఴ్ మేల్।
ప్రయోజనమని ఈ లోకమును సృజించినవాని కీర్తిపై

మరుళ్ ఇల్ వణ్ కురుకూర్ । వణ్ శడకోపన్ ।
అజ్ఞానము లేని సుందర తిరునగరి ఉదార శఠకోపులు

తెరుళ్ కొళ్ళ చొన్న । ఓర్ ఆయిరత్తుళ్ ఇప్పత్తు ।
జ్ఞానము కలుగ చెప్పిన సాటిలేని వేయిలో ఈ పదియు

అరుళ్ ఉడైయవన్ తాళ్ । అణైవిక్కుమ్ ముడిత్తే ॥
దయకలవాని పాదముల చేర్చును జన్మపోగొట్టి

ఆళ్వార్ తిరువడిగళే శరణమ్



dhivya prabandham - Koyil.org
thiruvAimozhi – 2.10 – kiLaroLi – dhivya prabandham

# THIRUVAIMOZHI 2-10 KILAROLI

## AVATHARIKA

కిళరొళి పదికం అవతారిక:
గత తి.మొ.(ఎమ్మావీడు)లో ప్రాప్యనిష్కర్ష చేసిన ఆళ్వార్లు తాము చేయాలనుకున్న కైంకర్యం శరీర అవసానం వరకు కూడా ఆగలేక, వెంటనే చేయాలని కోరుకుంటున్నారేమో అని సర్వేశ్వరుడు తాను వేంచేసిన తిరుమాలిరుఞ్జోలై మలైను చూపించగా, అక్కడి అఴగర్ భోగ్యత్వాన్ని, క్షేత్ర వైభవాన్ని అనుగ్రహిస్తూ, తిరుమాలిరుఞ్జోలై క్షేత్రాన్ని చేరి అక్కడి స్వామిని ఆశ్రయించమని చేతనులకు ఉపదేశం చేస్తున్నారు ఆళ్వార్లు.

PASURAM 1,2

తి.మొ.(2-10-2)పాశురంలో "చతురులైన యవ్వన స్త్రీలకు వశపడకుండా, గంభీరముగా ధ్వనించు శంఖము గల అఴగర్ కు నివాసస్థానమైన, చంద్రుడు ప్రాకుతున్న(ఎత్తైన) శిఖరము గల తిరుమాలిరుఞ్జోలై అను దివ్య క్షేత్రాన్ని స్తుతించి ఉజ్జీవించుటయే పరమ ప్రయోజనము" అని ఉపదేశిస్తున్నారు శ్రీమత్ శఠకోపమునులు.

తి.మొ.(2-10-1)పాశురంలో "వృద్ధిపొందు కాంతికి కారణమైన యవ్వనం నశించక ముందే, వృద్ధి చెందే దివ్యతేజస్సు గల ఆశ్చర్యభూతుడైన ఆ శ్రియఃపతి వేంచేసియున్న దివ్యస్థానమైన, పెరిగే లేత తోటలచే చుట్టబడియున్న తిరుమాలిరుఞ్జోలై అను దివ్య పర్వతమును ఆయాసం లేనివారై (ధృఢంగా ఉన్నపుడే) ఆశ్రయించడమే పురుషార్థము" అని ఉపదేశిస్తున్నారు ఆళ్వార్లు.



கோதை ஆண்டாள் - WordPress.com
Thirumalirumsolai – Kallazhagar



Wikimapia
Noopura Gangai / Theertha thotti




ePuja
Alagar Koil Kallazhagar Vishnu Temple





Anudinam.org
Thirumaliruncholai Sri Kallazhagar



acharya.org
thiru mAlirunjsOlai



Narasingam Yoga Narasimha Perumal



Sri Sundararaja perumal (Kallazhagar) , Sridevi, Bhoodevi

ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR

PADMAJA AMMA GARIKI DASOHAM









# THIRUVAIMOZHI 2-10 KILAROLI


కిళరొళి పదికంలో
తి.మొ.(2-10-3)పాశురంలో
"ప్రయోజనం లేని పనులు
చేస్తే లాభం లేదే ఓ మనసా!
నీలమేఘశ్యాముడైన ఆ
స్వామి ఆదరంతో నిత్యవాసం
చేస్తున్న కోవెలయై, దట్టంగా
వ్యాపించుటచే చీకటి
అలుముకొని మిక్కిలి
వ్యామోహాన్ని కలిగించే తోటలచే
చుట్టబడిన తిరుమాలిరుఞ్జోలై
అను పర్వతమునకు ప్రక్కన
ఉన్న కొండకు చేరినా చాలు, అదే
మనము చేయవలసిన పని"
అని ఆళ్వార్లు తమ మనసుకు
ఉపదేశిస్తున్నారు.

తి.మొ.(2-10-4)పాశురంలో
"క్రూరమైన కర్మపాశములను
పోగొట్టి, కైంకర్యార్థమై స్వామిని
చేరి ఉజ్జీవించుటకై..., పెద్దకొండ
అయిన ఆ గోవర్ధనగిరిని ఎత్తి,
ఆ శ్రీకృష్ణ పరమాత్మ తన
ఆపత్సఖత్వ గుణమనే మహిమ
ప్రకాశించే విధంగా వేంచేసిన
కోవెలయై, వర్షాకాల మేఘాలు
దోగాడే ఎత్తైన, విశాలమైన
తోటలు కల ఆ దివ్యపర్వతమైన
తిరుమాలిరుఞ్జోలైని
ఆశ్రయించడమే(చేరడమే)
చేయవలసిన పద్ధతి" అని
ఉపదేశిస్తున్నారు శ్రీమత్
శఠకోపమునులు.






RAMA, KRISHNA








PASURAM 3,4



MEGHAVARNUDU



PAPAM, PUNYAM




PADMAJA AMMA GARIKI DASOHAM



GODHA NACHIYAAR THIRUNAKSHATRA SUBHAKANKSHALU

ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR



dhivya prabandham - Koyil.org

thiruvAimozhi – 2.10 – kiLaroLi –

Visit




# THIRUVAIMOZHI 2-10 KILAROLI

# PASURAM 5,6,7




Madurai District

Visit



Wikipedia

Alagar Koyil - Wikipedia




Amazon.in

Buy Krishna and Jarasandha (Amar

Visit

తి.మొ.(2-10-5)పాశురంలో "అనేక విధములైన బలములచేత క్రూరపాపములను పెంచుకోక, ఆశ్రితరక్షణ అనే ధర్మమునందు సదా సిద్ధంగా ఉండే చక్రమును ధరించిన ఆ స్వామి వేంచేసిన, నిర్మల సుందర జలపాతములచే చుట్టబడిన తిరుమాలిరుఞ్జోలై పరిసరమున గల పర్వతమును చేరుటయే ఉపాయము" అని ఉపదేశిస్తున్నారు ఆళ్వార్లు.

తి.మొ.(2-10-6)పాశురంలో "ఓ భక్తులారా! తుచ్ఛమైన సంసారమందాసక్తిని వదలి, నవనీతచోరుడైన కణ్ణపిరాన్ వాసస్థానమై, పిల్లలతో కూడిన జింకలు చేరిన తిరుమాలిరుఞ్జోలై చేరు మార్గము పొందవలెనని తలచినా అదే మంచి ఉపాయము" అని


THIRUMALIRUMSOLAI

VARAHA AVATAR




తి.మొ.(2-10-7)పాశురంలో "సంసారమనే నరకమున మునగక, మునుపు భూమిని అండభిత్తినుండి విడదీసిన ఆ ఆదివరాహస్వామి వేంచేసి ఉండే, దోషరహిత చంద్రుడు చేరియున్న తిరుమాలిరుఞ్జోలైను మన స్వరూపానురూపమైన యోగ్య ప్రకారముచే పొంది నిత్యవాసము చేయుటయే శ్రేష్ఠము అని తలచండి" అని ఉపదేశిస్తున్నారు శ్రీమత్ శఠకోపమునులు.










Quora

Who was Paundraka Vasudeva in Mahabharat? - Quora

Visit

PADMAJA AMMA GARIKI DASOHAM



ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR



PRADHAKSHINA

Pradakshina importance ...



PUTANA VADH

MAAYAVAN




VATAPATRASAI




GEETHACHARYUDU



Pinterest

Visit

KRISHNA & ARJUNA | Hindu gods,







# THIRUVAIMOZHI 2-10 KILAROLI



GARUDALWAR, CHAKRATHALWAN THIRUNAKSHATRA SUBHAKANKSHALU





కిళరొళి పదికంలో
తి.మొ.(2-10-8)పాశురంలో "పరమాత్మ కైంకర్యమునకు అనువైన శరీరం అనే బలం పొంది, దానిని భగవత్ వ్యతిరిక్త విషయములకు ఖర్చు చేయక, ఆశ్చర్యభూతుడైన గోపాలుడు సంచరించే, ఆ స్వామి నిత్యవాసం చేసే, నిత్యసూరులు ప్రదక్షిణ చేయు తిరుమాలిరుఞ్జోలైకు.. ప్రదక్షిణ, నమస్కారములు చేసి నిత్యము చేరి ఉండుటయే తగినది" అని చేతనులకు ఉపదేశిస్తున్నారు.
తి.మొ.(2-10-9)పాశురంలో "క్రూరమైన పాపములలో మునగక, పూతన సంహారకుడు నిత్యవాసం చేసే గొప్పస్థానము, యవ్వనంలో ఉన్న ఏనుగులు గుంపులుగా చేరియున్న, తిరుమాలిరుఞ్జోలైకి నమస్కరించాలని తలంపు రావడమే ఆత్మకు విజయ హేతువు అని తెలుసుకోండి" అంటున్నారు.



తి.మొ.(2-10-10)పాశురంలో "ధనసంపాదనకు ఉపాయమని తలచి దొంగతనము-జూదము చేయక, పూర్వము వేదమును ప్రకాశింప చేసిన గీతాచార్యుడు ఆదరించినట్టి కోవెల, పుష్పములు వికసించియున్న, ఆడపక్షులతో కూడిన నెమళ్ళు సంచరించే తిరుమాలిరుఞ్జోలై చేరి ఉండుటయే పరమపురుషార్థము" అంటూ ఉపదేశిస్తున్నారు.


తి.మొ.(2-10-11)పాశురంలో "సంసారులకు ప్రయోజనంగా తలచి, ఈ లోకాన్ని సృజించిన ఆ పరమాత్మ కీర్తిని గురించి.. సుందరమైన ఆళ్వార్ తిరునగరిలోని, అజ్ఞానరహిత ఉదారులైన శ్రీమత్ శఠకోపమునులు చేతనులకు జ్ఞానమొసగేలా అనుగ్రహించిన వేయిపాశురాలలో ఈ పది పాశురములు... సంసారబంధము పోగొట్టి దయాస్వరూపుడైన పరమాత్మ శ్రీపాదములను చేర్చును" అంటూ ఫలశృతిని కృప చేస్తున్నారు.


PARAMATHMA SRI PADHALU



8,9,10,11 PASURALU

THIRUMALIRUMSOLAI






THIRUMALA



PRADHAKSHINA




PUTANA VADH



MAAYAVAN



VATAPATRASAI



GEETHACHARYUDU



PADMAJA AMMA GARIKI DASOHAM



ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR



**ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR**